Visakha Samacharam
MINI
FUNCTION HALL
100 Seating
Call : 93939 49345

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

హారిక, హాసిని
కేటరింగ్ & కుకింగ్
బ్రాహ్మణ భోజనాలు
అతి తక్కువ ధరలకే లభించును
All Function Catering (Veg) Order Taken
ప్రొప్రైటర్ : సంతోష్ కుమార్
Ph : 8985488221
9014911305
పెదగదిలి, సింహగిరి కోలని, విశాఖపట్నం

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 228 విశాఖపట్నం, 25 జూన్ 2024 మంగళవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## వైద్య ఆరోగ్య వర్సిటీకి ఎన్టీఆర్ పేరు పునరుద్ధరణ..



అమరావతి: ఏపీ సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన ఏపీ మంత్రివర్గ సమావేశం ముగిసింది. దాదాపు మూడున్నర గంటల పాటు కొనసాగిన ఈ భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు సీఎం చేసిన ఐదు సంతకాలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. వైద్య ఆరోగ్య వర్సిటీకి ఎన్టీఆర్ పేరు పునరుద్ధరించాలని నిర్ణయించింది.

మెగా డీఎస్సీ ద్వారా 16,347 పోస్టుల భర్తీ, ల్యాండ్ టైటిలింగ్ చట్టం రద్దు, ఏప్రిల్ నుంచి పింఛను రూ.4వేలకు పెంపు, అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ, నైపుణ్య గణన అంశాలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. కొత్తగా టెట్ నిర్వహణ, టెట్ లేకుండా డీఎస్సీ నిర్వహణ ప్రతిపాదనలపై చర్చించారు. డీఎస్సీ నిర్వహణకు సంబంధించిన షెడ్యూల్‌ను అధికారులు క్యాబినెట్ ముందుంచారు. జులై ఒకటి నుంచి ప్రక్రియను ప్రారంభించి డిసెంబర్ 10లోపు 16,347 పోస్టులను భర్తీ చేసేలా ప్రణాళికను రూపొందించారు. పింఛన్ల పెంపు అంశంపైనా మంత్రి వర్గంలో కీలకంగా చర్చించారు. దీని కింద ఇచ్చే మొత్తం రూ.3వేల నుంచి రూ.4లకు పెంచే నిర్ణయానికి ఆమోదం తెలిపారు. జులై 1 నుంచి పెంచిన పింఛన్లను ఇంటి వద్దే (మిగతా 2లో)

## బిజెపి రాజ్యసభాపక్ష నేతగా జేపీ నడ్డా

దిల్లీ: కేంద్ర మంత్రి, భాజపా జాతీయాధ్యక్షుడు జేపీ నడ్డా రాజ్యసభా పక్షనేతగా బాధ్యతలు చేపట్టనున్నారు. పెద్దల సభలో ఇప్పటివరకు పీయూష్ గోయల్ సభాపక్ష నేతగా ఉండగా.. ఇప్పుడు ఆయన స్థానంలో నడ్డాను ఎంపిక చేశారు. ఈ మేరకు సోమవారం అధికారిక ప్రకటన వెలువడింది. ప్రస్తుతం కేంద్రంలో ఆయన వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమం, ఎరువులు, రసాయనాల శాఖ మంత్రిగా ఉన్నారు.



ఈ ఏడాది ఫిబ్రవరిలో జేపీ నడ్డా వరుసగా మూడోసారి రాజ్యసభకు ఎన్నికైన సంగతి తెలిసిందే. గతంలో సొంత రాష్ట్రం హిమాచల్‌ప్రదేశ్ నుంచి పెద్దల సభకు ఎన్నికైన ఆయన.. ఈ సారి గుజరాత్ నుంచి ఎగువసభకు వెళ్లారు. ఇటీవల లోక్‌సభ ఎన్నికల్లో ప్రధాని మోదీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి రావడంతో నడ్డాను కేంద్ర మంత్రి వర్గంలోకి తీసుకున్నారు.

ఇక, పార్టీ అధ్యక్షుడిగా ఆయన పదవీకాలం ఈ నెలతో ముగియనుంది. అయితే, ఈ ఏడాది చివర్లో జరగనున్న నాలుగు రాష్ట్రాల ఎన్నికలు పూర్తయ్యే (మిగతా 2లో)

## విద్యాహక్కు చట్టంలో 25 శాతం ఉచిత సీట్లు రద్దు చేస్తూ హైకోర్టు ఉత్తర్వులు




విద్యాహక్కు చట్టంలో భాగంగా ప్రైవేట్ అన్‌ఎయిడెడ్ పాఠశాలల్లో 25 శాతం ఉచిత సీట్లు కల్పించాలంటూ గత ప్రభుత్వం జారీ చేసిన జీవోను రద్దు చేస్తూ ఏపీ హైకోర్టు ఉత్తర్వులు జారీచేసింది. 2022-23, 2023-24 విద్యా సంవత్సరాలకు గాను ప్రైవేట్ అన్‌ఎయిడెడ్ పాఠశాలలో 25 శాతం ఉచిత సీట్లు కల్పించాలన్న గత ప్రభుత్వ జీవోలపై దాఖలైన పిటిషన్లను విచారించిన హైకోర్టు ప్రభుత్వ నిర్ణయాన్ని తొందరపాటు చర్యగా అభివర్ణించింది.

తూర్పుగోదావరి జిల్లా ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్, ఇస్మా సంయుక్తంగా వేసిన పిటిషన్లపై నేడు విచారణ జరిపిన న్యాయస్థానం ఈ మేరకు తీర్పు వెలువరించింది. రాష్ట్ర విద్యాహక్కు చట్టాన్ని పూర్తిస్థాయిలో పరిగణనలోకి తీసుకుని వ్యవహరించాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి సూచించింది. పిటిషనర్ తరపున మతుకుమిల్లి శ్రీవిజయ్ వాదనలు వినిపించారు.

## నరేంద్ర మోదీ ప్రమాణ స్వీకారం



న్యూఢిల్లీ: 18వ లోక్‌సభ తొలిసమావేశాలు సోమవారం ఉదయం ప్రారంభమయ్యాయి. మొదటి రెండు రోజులు కొత్తగా ఎన్నికైన ఎంపీలు ప్రమాణ స్వీకారం చేస్తారు. 26వ తేదీన స్పీకర్ ఎన్నిక నిర్వహిస్తారు. 27వ తేదీన పార్లమెంట్ ఉభయ సభలనుద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగిస్తారు. ప్రొటెం స్పీకర్ భర్తృహరి మహతాబ్ ఎంపీలతో ప్రమాణ స్వీకారం చేయిస్తున్నారు. తొలుత వారణాసి ఎంపీగా ఎన్నికైన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రమాణ స్వీకారంచేశారు. మోదీ ప్రమాణం చేస్తుండగా సభ హర్షధ్వానాలతో దద్దరిల్లింది. ఆ (మిగతా 2లో)

## పంచెకట్టు.. తెలుగులో ప్రమాణం

### లోక్‌సభలో ఆకట్టుకున్న ఏపీ, తెలంగాణ ఎంపీలు



దిల్లీ: 18వ లోక్‌సభ తొలి సమావేశాలు (18th Lok Sabha) సోమవారం ప్రారంభమయ్యాయి. తొలి రోజు సభ్యుల ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని ప్రొటెం స్పీకర్ భర్తృహరి మహతాబ్ నిర్వహించారు. ఈసందర్భంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల ఎంపీలు తెలుగులో ప్రమాణం చేయడం విశేషం.

తొలుత ఎన్డీయే మంత్రివర్గంలోని (మిగతా 2లో)

## మంత్రి నారా లోకేష్ బాధ్యతల స్వీకరణ!

అమరావతి: రాష్ట్ర మానవవనరులు, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సచివాలయంలో సోమవారం నిరాడంబరంగా బాధ్యతలు స్వీకరించారు. వేద పండితుల మంత్రోచ్ఛారణల నడుమ సచివాలయంలోకి అడుగుపెట్టిన లోకేష్.. 4వ బ్లాక్ ఫస్ట్ ఫ్లోర్ రూమ్ నంబర్ - 208 చాంబర్ లో బాధ్యతలు చేపట్టారు. మెగా డీఎస్సీ విధివిధానాలకు సంబంధించిన ఫైలుపై లోకేష్ తొలిసంతకం చేసి, కేబినెట్ కు పంపారు. పలువురు విద్యార్థి, ఉపాధ్యాయ సంఘ నాయకులు లోకేష్ ను కలిసి అభినందనలతో ముంచెత్తారు. బాధ్యతల స్వీకరణ సందర్భంగా మంత్రులు గుమ్మడి సంధ్యారాణి, ఎస్.సవిత, టీజీ భరత్, మాజీ ఎంపీ గల్లా జయదేవ్, శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు, బోండా ఉమామహేశ్వరరావు, భాష్యం ప్రవీణ్, నక్కా ఆనందబాబు, ఎమ్మెల్సీలు పరుచూరి అశోక్ బాబు, వేపాడ చిరంజీవి, కంచర్ల శ్రీకాంత్, భూమిరెడ్డి రాంభూపాల్ రెడ్డి,



టీడీపీ ఎన్ఆర్ఐ విభాగం కోఆర్డినేటర్ వేమూరి రవికుమార్, తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు, ప్రధాన కార్యదర్శి (మిగతా 2లో)

## సుప్రీంకోర్టులో సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు ఎదురుదెబ్బ



న్యూఢిల్లీ: ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కేసులో ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు మరోసారి భారీ ఎదురుదెబ్బ తగిలింది. తన బెయిల్‌పై ఢిల్లీ హైకోర్టు విధించిన స్టేను సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో ఆయన దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ వాయిదా పడింది. విచారణను జూన్ 26 వరకు వాయిదా వేస్తున్నట్టు కోర్టు ప్రకటించింది. దీంతో కేజ్రీవాల్‌కు తీవ్ర నిరాశ ఎదురైంది. అయితే ఈ సందర్భంగా సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది.

ఈ కేసును ఢిల్లీ హైకోర్టు 'అసాధారణ పద్ధతి'లో నిర్వహించినట్టు గుర్తించామని కోర్టు వ్యాఖ్యానించింది. అదే రోజున తీర్పు చెప్పకుండా హైకోర్టు ఉత్తర్వులను రిజర్వ్ చేసిందని సర్వోన్నత న్యాయస్థానం ప్రస్తావించింది. అయితే తుది ఉత్తర్వులు రాకముందే దానిపై స్టే విధించి అదే ఆరోపిత తప్పును చేయబోమని సుప్రీం కోర్టు వ్యాఖ్యానించింది. ఈ కారణంగానే విచారణను వాయిదా వేసింది.

కాగా ఢిల్లీ కేసులో ఢిల్లీలోని సీబీఐ ప్రత్యేక న్యాయస్థానం రౌస్ అవెన్యూ కోర్టులో బెయిల్ వచ్చింది. అయితే బెయిల్ నిర్ణయాన్ని సవాలు చేస్తూ (మిగతా 2లో)

## పర్యావరణ పరిరక్షణే ధ్యేయం



భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): భీమిలి బీచ్ రోడ్ వద్ద గల ఉమర్ అలీషా రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం పలు చోట్ల మొక్కలు నాటే కార్యక్రమం జరిగింది.ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకల్లో భాగం గా ట్రస్ట్ కన్వీనర్ డాక్టర్ పింగళి ఆనంద్ ఆధ్వర్యంలో భీమిలి చిన్న బజారు వద్ద జమ్మి చెరువు పార్కు లోను, వివిధసచివాలయ ప్రాంగణం లోను, భీమిలి జూనియర్ సివిల్ జడ్జి కోర్ట్ ఆవరణలో పలు పండ్ల రకాలు, నీడ నిచ్చే మొక్కలను నాటడం జరిగింది.జూనియర్ సివిల్ జడ్జి కోర్ట్ ఆవరణలో ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి నాగేశ్వరరావు మొక్కలను నాటారు. అనంతరం ట్రస్ట్ కన్వీనర్ డాక్టర్ పింగళి ఆనంద్ కుమార్ మాట్లాడుతూ తమ ట్రస్ట్ చైర్మన్ సూచనల మేరకు తాము (మిగతా 2లో)

## క్లాక్ టవర్ పనులను త్వరితగతిన పూర్తి చేయండి




విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): నగర సుందరీకరణలో భాగంగా జగదాంబ జంక్షన్ లో ఏర్పాటు చేసిన క్లాక్ టవర్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, ఫోకస్ లైటింగ్ ఏర్పాటు చేసి అందంగా తిర్చిదిద్దాలని జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా నాలుగవ జోన్ పరిధిలోని జగదాంబ జంక్షన్ ఇందిరా ప్రియదర్శిని మున్సిపల్ స్టేడియంలలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను జీవీఎంసీ అదనపు కమిషనర్ (డెవలప్ మెంట్) కె.ఎస్.విశ్వనాథన్ తో కలిసి పరిశీలించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఎంతో పేరున్న జగదాంబ జంక్షన్ కూడలి అభివృద్ధి చేయడం జరుగుతుందని అందులో భాగంగా జగదాంబ జంక్షన్ వద్ద సుందరమైన ఆకృతులతో క్లాక్ టవర్ ను ఏర్పాటు చేసి, ప్రతి గంట సమయానికి క్లాక్ నుండి గంటల శబ్దం వచ్చేటట్లు ఏర్పాటు చేయడమైనదన్నారు. రాత్రి వేళలలో కూడా అందంగా ఉండేటట్లుగా క్లాక్ టవర్ పై కాంతి పడే విధంగా అన్ని వైపులా విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని, ఆ ప్రాగణంలో అందమైన మొక్కలు తో, పచ్చ దనం తో, ఆకర్షణీయంగా తీర్చిదిద్దా లని, ఆ ప్రాంతంలో నూతనంగా ఏర్పాటు చేసిన డివైడర్ సెంటర్ మీడియన్ లో అందమైన మొక్కలను ఏర్పాటు చేసి వాటి నిర్వహణా చర్యలు చేపట్టాలని, అలాగే జగదాంబ జంక్షన్ పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా చూడాలని పర్యవేక్షక ఇంజ నీరు వినయ్ కుమార్ ను ఆదేశించారు.

అనంతరం ఇందిరా ప్రియదర్శిని మున్సిపల్ (మిగతా 2లో)

## ఐదేళ్లలో ఒక్క టీచర్ పోస్టూ భర్తీ చేయలేదు

విజయవాడ: గత ప్రభుత్వం ఐదేళ్లలో ఒక్క టీచర్ పోస్టు కూడా భర్తీ చేయకుండా నిరుద్యోగులను దగా చేసిందని మంత్రి పార్థసారథి ధ్వజమెత్తారు. సీఎం చంద్రబాబు ఇచ్చిన హామీ ప్రకారం మెగా డీఎస్సీ పేరిట అన్ని స్కూళ్లలో 16,347 టీచర్ పోస్టుల భర్తీకి క్యాబినెట్ ఆమోదించిందని వెల్లడించారు. క్యాబినెట్ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను ఆయన మీడియాకు వెల్లడించారు. "గత ప్రభుత్వం ఐదేళ్లలో ఒక్క టీచర్ పోస్టు కూడా భర్తీ చేయలేదు. ఎన్నికల ముందు మాత్రమే డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చారు. గత ప్రభుత్వం నిరుద్యోగులకు తీరని నష్టం చేసింది. టెట్ పరీక్షను ప్రతి ఆర్నెల్లకోసారి నిర్వహించాల్సి ఉండగా.. అలా చేయకపోవడం వల్ల వేలాది మంది నిరుద్యోగులు నష్టపోయారు. టెట్‌లో తమ మార్కులు ఇంప్రూవ్



చేసుకొనే అవకాశం కోల్పోయారు. పిల్లలకు నాణ్యమైన విద్య అందించాలని సీఎం ఆదేశించారు" అని వివరించారు.

**ఆ చట్టం చూస్తే చాలు.. గత పాలనేంటో తెలుస్తుంది!**

"ల్యాండ్ టైటిలింగ్ చట్టం చూస్తే చాలు.. గత ప్రభుత్వ పాలన ఏంటో తెలుస్తుంది. కేంద్రం చెప్పిన దానికి రాష్ట్రం అమలు చేసిన దానికీ అసలు పొంతన లేదు. భాజపా పాలిత రాష్ట్రం ఏ ఒక్కటీ ఈ చట్టాన్ని అమలు చేయలేదు. ఈ చట్టం వల్ల సన్న, చిన్నకారు రైతులు సమస్యలు ఎదుర్కొన్నారు. వివాదాలు వస్తే అప్పిలేట్ అథారిటీ ఎవరో చెప్పలేదు. ల్యాండ్ టైటిలింగ్ చట్టంలో నేరుగా హైకోర్టుకే జ్యురిస్‌డిక్షన్ ఇచ్చారు. పేద రైతు ఎవరైనా ఖర్చులు భరించి హైకోర్టుకు వెళ్లగలరా? ల్యాండ్ టైటిలింగ్ చట్టం రద్దు నిర్ణయాన్ని క్యాబినెట్ ఆమోదించింది. రైతులందరికీ ఒరిజినల్ డాక్యుమెంట్లు ఇస్తాం" అన్నారు.

**ఇంటికే వెళ్లి పింఛను అందిస్తాం**

"పింఛను పెంచిన మొత్తాన్ని రూ.4 వేలు జులై 1 నుంచి ఇస్తాం. పింఛను పెంపు వల్ల 65 లక్షల మందికి లబ్ధి జరుగుతోంది. సచివాలయ సిబ్బంది ద్వారా ఇంటింటికీ వెళ్లి పింఛను పంపిణీ చేస్తాం. కొన్ని రకాల వ్యాధి బాధితులకు రూ.10వేలు పింఛను ఇస్తాం. స్కిల్ డెవలప్‌మెంట్‌కు మా ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుంది. (మిగతా 2లో)

## (మొదటి పేజీ తరువాయిలు)

### వైద్య ఆరోగ్య వర్సిటీకి ఎన్టీఆర్ పేరు పునరుద్ధరణ..

అందజేయాలని నిర్ణయించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు గత మూడునెలలకు కలిపి వచ్చే నెలలో ఒక్కొక్కరికి రూ.7వేల పింఛను అందనుంది. రాష్ట్రవ్యాప్తంగా 65 లక్షల మంది లబ్ధిదారులకు ఈ మొత్తాలను పంపిణీ చేయనున్నారు.

గంజాయి నివారణకు హోంమంత్రి అనిత సారథ్యంలో మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. హోం, రెవెన్యూ, హెల్త్, గిరిజన శాఖ మంత్రులతో ఉప సంఘం ఏర్పాటు చేయనున్నారు. గంజాయి నియంత్రణపై మంత్రుల కమిటీలో సభ్యుడిగా మంత్రి నారా లోకేశ్ ఉండనున్నారు. 6 శాఖలపై శ్వేతపత్రాలు విడుదల చేయాలని క్యాబినెట్‌లో నిర్ణయం తీసుకున్నారు. పోలవరం, అమరావతి, విద్యుత్, పర్యావరణం, మద్యం, ఆర్థిక అంశాలతో పాటు శాంతిభద్రతల అంశంపైనా శ్వేతపత్రాలు విడుదల చేయాలని నిర్ణయించారు. క్యాబినెట్ భేటీ అనంతరం రాజకీయ అంశాలపై మంత్రులకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేయనున్నారు.

### రాజ్యసభాపక్ష నేతగా జేపీ నడ్డా

వరకూ పదవిలో కొనసాగాలని అధిష్ఠానం నడ్డాను కోరినట్లు సమాచారం. అన్ని రాష్ట్రాల్లో సంస్థాగత ఎన్నికలు 50 శాతం పూర్తయిన తర్వాతే కొత్త జాతీయ అధ్యక్షుడిని ఎన్నుకోవాలని పార్టీ నిబంధనలు చెబుతున్నాయి. డిసెంబరు-జనవరిలో ఈ ప్రక్రియ పూర్తయ్యే అవకాశం ఉంది.

2019 లోక్‌సభ ఎన్నికల సమయంలో భాజపా అధ్యక్షుడిగా ఉన్న అమిత్ షా.. కేంద్ర హోం శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. అప్పుడు కార్యనిర్వాహక అధ్యక్షుడిగా నియమితులైన నడ్డా .. జనవరి 2020లో పూర్తిస్థాయి అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించారు. పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషించారు.

### నరేంద్ర మోదీ ప్రమాణ స్వీకారం

తరువాత రాధా మోహన్ సింగ్, రాజ్‌నాథ్ సింగ్, అమిత్ షా, నితిన్ గడ్కరీ, శివరాజ్ సింగ్ చౌహాన్ ఎంపీలుగా ప్రమాణ స్వీకారం చేశారు.. మంత్రులు ఎంపీలుగా ప్రమాణ స్వీకారం తరువాత రాష్ట్రాల వారీగా అక్షర క్రమంలో ఎంపీల ప్రమాణ స్వీకారం చేస్తున్నారు.

### పంచెకట్టు.. తెలుగులో ప్రమాణం

కేంద్రమంత్రులు జి.కిషన్‌రెడ్డి (భాజపా), కింజరాపు రామ్మోహన్ నాయుడు (తెదేపా), పెమ్మసాని చంద్రశేఖర్ (తెదేపా), బండి సంజయ్ (భాజపా), భూపతిరాజు శ్రీనివాసవర్మ (భాజపా) తెలుగులో ప్రమాణస్వీకారం చేశారు. మంత్రిమండలి సభ్యుల ప్రమాణం పూర్తయిన తర్వాత ఆంగ్ల అక్షరమాల క్రమం ప్రకారం రాష్ట్రాలకు చెందిన ఎంపీలు ప్రమాణం చేశారు.

తొలుత ఏపీ ఎంపీలకు అవకాశం రాగా.. అందులోనూ కొందరు ఎంపీలు తెలుగులో ప్రమాణం చేశారు. వీరిలో మతుకుమిల్లి శ్రీభరత్, కలిశెట్టి అప్పలనాయుడు, దగ్గుబాటి పురందేశ్వరి, వల్లభనేని బాలశౌరి, కేశినేని శివనాథ్ (చిన్ని), లావు శ్రీకృష్ణ దేవరాయలు ఉన్నారు. మిగతావారు హిందీ, ఇంగ్లీష్‌లలో ప్రమాణం చేశారు. ఇక, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, తెదేపా ఎంపీ అప్పలనాయుడు తెలుగు సంప్రదాయం ఉట్టిపడేలా పంచెకట్టులో తొలిరోజు సభకు హాజరయ్యారు. అంతకుముందు కలిశెట్టి సైకిల్‌పై పార్లమెంట్‌కు రావడం విశేషం.

### సచివాలయంలో మంత్రి నారా లోకేష్ బాధ్యతల స్వీకరణ!

రవినాయుడు, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ప్రణవ్ గోపాల్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నాదెండ్ల బ్రహ్మం, మాజీ ఎమ్మెల్సీలు వైవీబీ రాజేంద్రప్రసాద్, ఏఎస్ రామకృష్ణ, బుద్దా నాగ జగదీష్, అంగర రామ్మోహన్ రావు, పోలీస్ హౌసింగ్ కార్పోరేషన్ మాజీ ఛైర్మన్ నాగుల్ మీరా తదితరులు లోకేష్ ను కలిసి అభినందనలు తెలిపారు.

### సుప్రీంకోర్టులో సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు ఎదురుదెబ్బ

ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్‌పై హైకోర్టు స్టే విధించింది. హైకోర్ట్ నిర్ణయాన్ని సవాలు చేస్తూ కేజ్రీవాల్ సుప్రీంకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే.

### పర్యావరణ పరిరక్షణే ధ్యేయం

మొక్కలను నాటే కార్యక్రమం చేపట్టామన్నారు. ప్లాస్టిక్ రహిత సమాజం కు తమ వంతుగా కృషి చేస్తూ వివిధ ప్రాంతాలలో మొక్కలను నాటుతూ తద్వారా పర్యావరణ పరిరక్షణే ధ్యేయం గా తాము కృషి చేస్తున్నామని ఆయన అన్నారు. కార్యక్రమం లో భీమిలి న్యాయవాదుల సంఘము అధ్యక్షులు ఎంవి పార్వతీశం, కార్యదర్శి కెఎస్ఎం సుధాకర్, సీనియర్ న్యాయవాదులు పప్పు ఎస్ఎల్ కె భరద్వాజ్,ట్రస్ట్ ప్రతినిధులు పి మంజుల,రామిరెడ్డి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

### క్లాక్ టవర్ పనులను త్వరితగతిన పూర్తి చేయండి

స్టేడియం అంతటా పరిశీలించి గ్యాలరీ పెయింటింగ్ అద్భుతంగా ఉందని కొనియాడారు. స్టేడియం గ్రౌండ్లో గుంతలు లేకుండా గ్రౌండ్ సమాంతరంగా ఉండేలా గ్రౌండ్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని ప్రాంగణం లో టెన్నిస్, బ్యాట్మెంటన్, బాక్సింగ్, కరాటే, జిమ్ మొదలైన కోర్టులను త్వరతగతిన పూర్తి చేయాలని స్టేడియం బయట గ్రీనరీ పెంపొందించడంతోపాటు నీడనిచ్చే గ్రాస్ ఏర్పాటు చేయాలని పర్యవేక్షక ఇంజనీరు పివివి సత్యనారాయణ రాజును కమీషనరు ఆదేశించారు. ఈ పర్యటనలో జోనల్ కమీషనర్ ప్రసాదరావు, కార్యనిర్వహక ఇంజనీర్లు సుబ్బారావు, సంతోషి, ఏసీపి ఝాన్సీ, టిపిఓ వినయ్ ప్రసాద్, హార్టికల్చరల్ అధికారి అర్చన తదితరులు పాల్గొన్నారు.

### ఐదేళ్లలో ఒక్క టీచర్ పోస్టూ భర్తీ చేయలేదు

వ్యవసాయ రంగంలోనూ స్కిల్ డెవలప్‌మెంట్ అమలు చేస్తాం. గంజాయి నియంత్రణకు మంత్రులతో కమిటీ ఏర్పాటు చేయగా.. ఈ కమిటీలో సభ్యులుగా హోం, విద్య, ఎక్సైజ్, గిరిజనశాఖ మంత్రులు ఉంటారు. గంజాయి సమస్యను అరికట్టేందుకు కట్టుబడి ఉన్నాం. రాష్ట్రంలో గంజాయి అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకున్నాం. కమిటీ ఇచ్చిన సూచనల మేరకు చర్యలు తీసుకుంటాం" అని తెలిపారు.

ఒకేసారి 183 అన్న క్యాంటీన్లు ప్రారంభిస్తాంపేదవాడికి నాణ్యమైన భోజనం అందించేందుకు అన్న క్యాంటీన్లను మళ్లీ ప్రారంభిస్తున్నాం. రూ.5కే భోజనం అందించేలా మొదట 183 అన్న క్యాంటీన్లను ఆగస్టు నుంచి ప్రారంభిస్తాం.. త్వరలో మరో 20 అన్న క్యాంటీన్లను తెరుస్తాం. వైఎస్ఆర్ ఆరోగ్య వర్సిటీ పేరును ఎన్టీఆర్ ఆరోగ్య వర్సిటీగా మార్చాం. వర్సిటీ పేరు మార్పు వల్ల వైద్యులు అనేక ఇబ్బందులు పడ్డారు. దీంతో వైద్యులు, ప్రజాప్రతినిధుల విజ్ఞప్తుల మేరకు ఆ పేరును మార్పు చేశాం. రాష్ట్రంలో నైపుణ్య గణన కార్యక్రమానికి, రాష్ట్ర ఏజీగా దమ్మాలపాటి శ్రీనివాస్‌ను నియమిస్తూ క్యాబినెట్ ఆమోదం తెలిపింది" అని మంత్రి వివరించారు.

## 48 గంటల్లో మహిళ హత్య కేసులో నిందితులను అరెస్టు



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో చీరాల మహిళ హత్య కేసులో నిందితులను 48 గంటల్లో పోలీసులు అరెస్టు చేశారు . గతానికి నేటికీ ఎంత తేడా ఉందో ప్రజలు గమనించాలని తెలుగు మహిళా జిల్లా ప్రధాన కార్యదర్శి సుకల రమణమ్మ అన్నారు. సోమ వారం పార్లమెంట్ కార్యాలయం జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు.మహిళ పై అత్యాచారం, హత్య ఘటన పై రెండు రోజుల క్రితం స్వయంగా స్పందించి ఆదేశాలు ఇచ్చిన సిఎం ఆదేశాలతో ఘటనా ప్రాంతానికి వెళ్లిన హోం మంత్రి అనిత,బాధిత కుటుంబానికి ప్రభుత్వం తరుపున రూ.10 లక్షల ఆర్థిక సాయం అందించారని కేసును స్వయంగా సిఎం పర్యవేక్షణ వల్ల వేగంగా కదిలిన ఉన్నతాధికారులు ఎస్పీ పర్యవేక్షణలో నిందితులను పట్టుకునేందుకు 10 బృందాలు ఏర్పాటు చేసిహత్య జరిగిన 48 గంటల్లో ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్టు అరెస్టు చేశారని అన్నారు. రాష్ట్ర తెలుగు మహిళ ఉపాధ్యక్షురాలు కొణతాల రత్న కుమారి మాట్లాడుతూమహిళలపై అఘాయిత్యాలు, దాడుల విషయంలో వేగంగా స్పందిచాలని, కఠినంగా వ్యవహరించాలని పోలీసులను కోరారు. నేరం చేస్తే శిక్ష తప్పదు అనే భయం ఉంటే నేరాలను కట్టడి చెయ్యవచ్చుని, గత ప్రభుత్వం నిర్లక్ష్యం ధోరణి, వైసిపి మూకలు లకు ప్రభుత్వం సహకారం ఉండటం వల్లే దారుణమైన సంఘట నలు జరిగాయని, మాదకద్రవ్యాల మత్తులో జరుగుతున్న నేరాలపై ఫోకస్ పెట్టాలన్న పోలీసులకు విజ్ఞప్తి చేశారు. విలేకరుల సమావేశంలో తెలుగు మహిళా రాష్ట్ర అంగన్వాడీ ఉపాధ్యక్షు రాలు రాజాన నారాయణమ్మ జిల్లా తెలుగు మహిళ ఆర్గనైజింగ్ కార్యదర్శి వేదుల సూర్యప్రభ జిల్లా కార్యదర్శి రేబాక మాలతి లాలం శాంతి బిశెట్టి హేమ కోలాట ధనమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పీలా మహలక్ష్మి నాయుడు 14వ వర్ధంతి కార్యక్రమం



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): దివంగత టీడీపీ నాయకులు, మాజీ ఎంపీపీ పీలా మహాలక్ష్మి నాయుడు 14వ వర్ధంతి సందర్భంగా పెందుర్తి స్వగృహంలో మాజీ శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ వారి కుటుంబ సభ్యులు మహాలక్ష్మి నాయుడు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం పెందుర్తి గౌరీ సేవా సంఘంలో జరిగిన కార్యక్రమంలో మహాలక్ష్మి నాయుడు చిత్రపటానికి పూలమాలు వేసి శాసనసభ్యులు గణబాబు , జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాసరావు నివాళులు అర్పించారు. అనకాపల్లి పట్టణంలోని గవరపాలెం టీడీపీ కార్యాలయంలో మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి పీలా గోవింద సత్యనారాయణ తండ్రి పీలా మహాలక్ష్మి నాయుడు వర్ధంతి సంధ్భంగా టీడీపి నాయకులు, కార్యకర్తలు మాజీ ఎంపీపీ మహాలక్ష్మి నాయుడు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## అతిసార నియంత్రణకు జిల్లా స్థాయిలో టాస్క్ ఫోర్స్ ఏర్పాటు



విజయనగరం: జిల్లాలో అతిసార వ్యాధి వ్యాప్తిని నిరోదించేందుకు పది ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులతో ఒక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేస్తున్నట్టు జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్ చెప్పారు. జూలై 1 నుంచి ఆగష్టు 31 వరకు రెండు నెలల పాటు యీ వ్యాధిని నియంత్రించేందుకు టాస్క్ ఫోర్స్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టనున్నట్టు వెల్లడించారు. జిల్లా స్థాయి అతిసార నియంత్రణ టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం సోమవారం కలెక్టర్ కార్యాలయ ఆడిటోరియం లో జరిగింది. యీ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యంగా ఐదేళ్ల లోపు పిల్లలు ఎవ్వరూ యీ వ్యాదిన బారిన పడి మరణించకుండా ఇంటింటికీ ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లు, జింక్ ప్యాకెట్లు పంపిణీ, తాగునీటి వనరులు కలుషితం కాకుండా వాటిని తరచుగా క్లోరినేషన్ చేయించడం, స్కూల్ పిల్లల్లో భోజనానికి ముందు చేతులు శుభ్రపరచుకొనేలా చర్యలు చేపట్టడం, పరిసరాల పరిశుభ్రత చర్యలు చేపట్టడం వంటి చర్యల ద్వారా వచ్చే రెండు నెలల కాలంలో జిల్లాలో అతిసార మరణాలు సంభవించకుండా అప్రమత్తంగా వుండాలని జే.సి. ఆదేశించారు.

జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా.భాస్కర్ రావు యీ కార్యక్రంపై వివరిస్తూ స్టాప్ డయేరియా కార్యక్రమాన్ని వచ్చే రెండు నెలల కాలంలో దేశవ్యాప్తంగా చేపట్టాలని కేంద్ర ప్రభుత్వ సూచనల మేరకు యీ కార్యక్రమాన్ని రాష్ట్రంలో నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ, మహిళాశిశు సంక్షేమ శాఖ, గ్రామీణ నీటిసరఫరా, పంచాయ తీరాజ్, విద్యా శాఖ, అటవీ పర్యావరణ మంత్రిత్వ శాఖ, ప్రజారోగ్య ఇంజనీరింగ్, గ్రామీణాభివృద్ధిశాఖ, ఆహారం, పౌరసరఫరాలు, పట్టణాభివృద్ధి తదితర శాఖలు ఇందులో భాగస్వామ్యం అవుతున్నట్టు చెప్పారు.

జిల్లాలో 1.34 లక్షల మంది ఐదేళ్ల లోపు వయస్సు గల చిన్నారులు వున్నట్టు చెప్పారు. ముఖ్యంగా మురికి వాడలు, గిరిజన ప్రాంతాలు, వరద ముంపునకు గురయ్యే ప్రాంతాలు, మత్స్య కార నివాస గ్రామాల్లో యీ వ్యాధి ప్రబలకుండా ప్రత్యేక కార్యాచరణ రోపొందిస్తున్నట్టు పేర్కొన్నారు. జిల్లాలో ఐదేళ్ల లోపు వయస్సు గల చిన్నారులు వున్న ప్రతి ఇంటికి రెండు ఐ.ఆర్.ఎస్. ప్యాకెట్ లు, 14 జింక్ మాత్రలు పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్టు చెప్పారు.

## ఆంధ్ర యూనివర్సిటీలో జరుగుతున్నటువంటి అన్యాయాలను అక్రమాలను న్యాయ విచారణ జరిపించాలి



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంధ్ర యూనివర్సిటీలో జరుగుతున్నటువంటి అన్యాయాలను అక్రమాలను న్యాయ విచారణ జరిపించాలని డా.శీతల్ కన్వీనర్ స్టేట్ ఉమెన్స్ వింగ్ యాప్ పార్టీ.

కె.సుధాకర్ కాంగ్రెస్ పార్టీ మాట్లాటుతూ, యునివర్శిటీ లో విద్యార్థి , ఉద్యోగ వ్యతిరేక నిర్ణయాలు తీసుకోవడం వల్ల విద్యార్థులు ఉద్యోగులు నష్టపోయారు. ఉత్తరాంధ్రలో దళితులు గిరిజనులు మరియు బీసీలు చదువుకునే సబ్జెక్టులను క్లోజ్ చేయటం అనేది తీవ్రంగా ఖండించ వలసిన అంశంగా పేర్కొన్నారు.భూసి .వెంకటరావు, ప్రెసిడెంటు, విదశం ఐక్య వేదిక. అదే రకంగా యూనివర్సిటీలో ఏర్పాటు చేసినటువంటి టిటిఆర్ హబ్బు రద్దు చేయాలని అందులో 1400 పైగా అడ్మిషన్లు నిర్వహించారు వాటి పైన న్యాయ విచారణ జరిపించాలి అదే రకంగా పరీక్ష పేపర్లు తయారు చేయడం మరియు కూడా టిడిఆర్ హబ్ ద్వారా జరగటం అనేది విడ్డూరంగ ఉంది దానికోసం యూనివర్సిటీలో కంట్రోల్ ఆఫ్ ఎగ్జామ్ మరియు కాన్ఫిడెన్షియల్ సెక్షన్లో ఉండగా పార్లర్గా ఇది ఎందుకు టీడీపీ ఏర్పాటు చేయవలసి వచ్చిందో చెప్పవలసిన అవసరం ఉంది అదే రకంగా ఎస్ఐబి స్కూల్ ఆఫ్ ఇంటర్నేషనల్ బిజినెస్ అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఏర్పాటు చేసిన బిజినెస్ లో నోటిఫికేషన్ లేకుండా నియమకాల చేపట్టటం ప్రవేట్ కళాశాలలోని ఫ్యాకల్టీని అందులో నియమించటం యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్లను అతిథి అధ్యాపకులుగా నియమించడం అనేది విడ్డూరంగా ఉందని ఈ సందర్భంగా వక్తలు తెలియజేశారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం కళాశాలలో ఏర్పాటు చేసినటువంటి మూడు అంచల భద్రతను తొలగించాలని వక్తలు కోరారు.ఆంధ్ర యూనివర్సిటీలో తొలగించిన 150 మంది బెస్ట్ ఫ్యాకల్టీలను తిరిగి తీసుకోవాలని మరియు కన్సోల్డేటెడ్ వే ఇవ్వాలని ఈ సందర్భంగా వక్తలు కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం సురేష్ మీనన్ చిన్నారావ్, భీమ్ సన్ ఆర్గనైజేషన్, ఎస్సార్ వేమన భారత్ బచావో అప్పారావు సుజాత రాజు, రాంబాబు ,ఎల్లి నాయుడు, శ్రీనివాస్, అభిలాష్, కళ్యాణి, భాను ,దాస్ ,శ్యాంసుందర్, తదితరులు పాల్గొన్నారు.

| పంచాంగం | మంగళవారం 25-06-2024<br>క్రోధి నామ సంవత్సరము<br>ఉత్తరాయణం, గ్రీష్మరుతువు<br>జ్యేష్ఠమాసం |
|---|---|
| తిథి | : బ. చవితి రా. 01.02 |
| నక్షత్రం | : శ్రవణం సా. 05.02 |
| వర్జ్యం | : రా. 08.48 ల 10.20 |

## రైతు భరోసా లో వరి విత్తనాలు పంపిణీ



చోడవరం, (విశాఖ సమాచారమ్): మండలం రాయపురాజుపేట గ్రామంలో రైతులకు రైతు భరోసా ద్వారా వరి విత్తనాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొడ్డేడ రామానాయుడు మండల పార్టీ ప్రెసిడెంట్ బొడ్డేడ గంగాధర్ పాలు ప్రెసిడెంట్ బొడ్డేడ రాజబాబు ప్రభాకర్ నాగేష్ అలాగే ఆర్ బి కే సీఈవో ఉమా గ్రామ పెద్దలు రైతులు పాల్గొన్నారు సుమారు 60 మంది రైతులకు ఈ వరి విత్తనాలు పంపిణీ చేయడం జరిగింది.

## మాదక ద్రవ్యాల నిరోధం పై విద్యార్థులకు అవగాహన



భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): భీమిలి ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో మాదక ద్రవ్యాల నిరోధం పై విద్యార్థులకు సోమవారం అవగాహన కార్యక్రమం జరిగింది.స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో ఆధ్వర్యంలో100 రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగం గా జరిగిన కార్యక్రమం లో పాల్గొన్న ఎస్ ఐ చిన్నం నాయుడు గంజాయి, హెరాయిన్, కొకైన్ వంటి మాదక ద్రవ్యాలు వాడడం వల్ల వచ్చే నష్టాలు, అనర్థాలను గురించి డిజిటల్ బోర్డు ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు. కావున విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరం గా ఉండాలని తద్వారా ఉత్తమ పౌరులుగా ఎదగాలని ఆయన కోరారు. కార్యక్రమం లో ప్రాధనోపాధ్యాయులు పి రమణ, ఉపాధ్యాయులు నానాజీ, కానిస్టేబుల్లు వీరభద్రరావు, దేముడు రాజు తదితరులు పాల్గొన్నారు.

## నేను ఆరోగ్యంగా ఉన్నా.. మాజీ ఎమ్మెల్యే అదిప్



పరవాడ, (విశాఖ సమాచారమ్): మాజీ ఎమ్మెల్యే అదీప్ రాజు ఆరోగ్యంగా ఉన్నానంటూ పత్రికా ప్రకటన తెలిపారు.

గ్యాస్ట్రిక్ పెయిన్ రావడంతో ఆసుపత్రిలో చేరాను ఇప్పుడు బాగానే ఉన్నాను..

అయితే సోషల్ మీడియాలో , మీడియాలో కుటుంబ కలహాలు వలన ఆత్మహత్య చేసుకున్నానని రకరకాల ఊహాగానాలు మొదలయ్యాయి.. ఇందులో వాస్తవం లేదు ఈ విషయాన్ని గమనించగలరనీ అన్నారు. నేతలతో ఆత్మీయ సమావేశం అనంతరం కుటుంబ సభ్యులతో కూడా భోజనానికి బయటకు వెళ్లి వచ్చాననీ. మీడియాలో సోషల్ మీడియాలో వస్తున్న విషయాలను నమ్మొద్దని, మనవి చేసుకున్నారు. మీరు ఎటువంటి అపోహలు నమ్మవద్దు నేను ఆరోగ్యంగానే ఉన్నానంటూ కార్యకర్తలకు, నాయకులకు తెలియజేశారు.

## ప్రారంభమైన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక



భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): స్థానిక జోనల్ కార్యాలయం లో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ(వేదిక) ప్రారంభమైనది. సూపరెండెంట్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమం లో ఇంజనీరింగ్ విభాగం కు సంబంధించి సమస్య పరిష్కరించాలని కోరుతూ ఒక అర్జీ వచ్చింది. కార్యక్రమంలో వివిధ విభాగాధికారులు పాల్గొన్నారు.

**స్పందన స్థానం లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార(వ్యవస్థ) వేదిక** : గత వైసీపీ ప్రభుత్వ కాలం లో అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో ప్రజలనుండి వచ్చే దరఖాస్తులను పరిశీలించి వాటి పరిష్కారం కోసం ప్రతి సోమవారం స్పందన నిర్వహించడం జరిగింది. అయితే కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత స్పందన పేరును తొలగించి దాని స్థానం లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక సోమవారం( జూన్ 24) నుండి ప్రారంభమయ్యింది.

# విశాఖ సమాచారమ్

మంగళవారం 25-06-2024


## విశ్వంలోని లోకాలు

విశ్వం మొత్తం 7 ఎగువ మరియు 7 దిగువ లోకాలను కలిగి ఉంది మరియు ఇవి విష్ణువుచే సృష్టించబడింది మరియు నియంత్రించబడింది. 14 లోకాల గురించిన వివరాలు ప్రాచీన వేదాలు, పురాణాలు మరియు అనేక ఇతర పవిత్ర గ్రంథాలలో పేర్కొనబడ్డాయి.

పురాణాల ప్రకారం, మానవులు తమ పూర్వ కర్మల ఆధారంగా ఆయా లోకాలకు చేరుకుంటారు మరియు మంచి కర్మలు చేసిన వారు స్వర్గ లోకం లేదా సత్య లోకం వంటి లోకాల ఉన్నత స్థాయికి చేరుకుంటారు. కాబట్టి పునర్జన్మలు తీసుకోకుండా ఉండాలంటే ఈ జన్మలో మంచి కర్మలు చేయడం మంచిది.

ఈ విశ్వంలో ఉన్న 14 లోకాల పేర్లు:

**01. సత్య-లోక:** ఇది సృష్టికర్త అయిన బ్రహ్మదేవుని లోకం. ఈ ప్రపంచంలో ఉన్నతమైన దేవతలు మాత్రమే ఉంటారు మరియు వారు పూర్తిగా బ్రహ్మదేవునిచే నియంత్రించబడతారు.

**02. తప-లోక:** ఈ లోకంలో గొప్ప దివ్య దేవతలు కొలువై ఉన్నారు.

**03. జన-లోక:** ఇక్కడ బ్రహ్మదేవుని గొప్ప కుమారులు మరియు బాల ఋషులు సనగాది ఋషులు విష్ణువును ఆరాధిస్తున్నారు.

**04. మహర్-లోక:** ఈ లోకంలో మహా ఋషులు జీవిస్తున్నారు.

**05. స్వర్-లోక:** ఇక్కడ దేవతలు మరియు ఇంద్రుడు నివసిస్తున్నారు.

**06. భువర్-లోక:** తొమ్మిది గ్రహాలు మరియు మిలియన్ల నక్షత్రాలు లోకంలో ఉన్నాయి. గొప్ప విష్ణు భక్తుడు, ధురువ భగవానుడు ఈ లోకంలో నివసిస్తున్నాడు.

**07. భూ-లోక:** భూమిని భూలోకం అని కూడా అంటారు, మనం ఈ భూమిలో జీవిస్తున్నాం.

**08. అటలా-లోక:** ఈ లోకంలో, భైరవ అని కూడా పిలువబడే శివుని రూపం అతని భార్య మాతా భవానితో కలిసి నివసిస్తుంది.

**09. వితల-లోక:** ఈ లోకంలో, యక్షులు అని పిలువబడే ఒక నిర్దిష్ట రకమైన రాక్షసులు నివసిస్తున్నారు మరియు వారు స్వర్గంలోని దివ్య దేవతల కంటే శక్తివంతమైనవారు.

**10. సుతల-లోక:** ఈ లోకంలో మహా రాక్షస రాజు శ్రీ మహాబలి తన రాజ్యాన్ని సుభిక్షంగా పరిపాలిస్తున్నాడు.

**11. తలతల-లోక:** ఈ లోకంలో దానవులు అని పిలువబడే దేవతలు నివసిస్తున్నారు.

**12. మహాతల-లోక:** ఈ లోకంలో రాక్షసులు, మెరుస్తూ ఉంటారు.

**13. రసతల-లోక:** ఈ లోకంలో వాసుకి అనే దివ్య సర్పం ఇతర సర్పాలతో కలిసి జీవిస్తోంది.

**14. పాతాళ-లోక:** ఇక్కడ సర్పరాజు ఆదిశేషుడు నివసిస్తున్నాడు.

## చెన్నై-విజయవాడ వందేభారత్ రైలు భీమవరం వరకు పొడిగింపు.!



ఏపీ ప్రజలకు గుడ్ న్యూస్. మరీ ముఖ్యంగా భీమవరం, ఏలూరు, పాలకొల్లు, కైకలూరు వాసులకు ఇది అద్దిరిపోయే శుభవార్త. వచ్చే నెల నుంచి భీమవరం మీదుగా వందేభారత్ రైలు పరుగులు పెట్టనుంది. ప్రస్తుతం చెన్నై-విజయవాడ మధ్య నడుస్తోన్న వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌ను భీమవరం వరకు పొడిగించేందుకు చెన్నై రైల్వే అనుమతులిచ్చింది.

వివరాల్లోకెళ్తే.. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల మధ్య నడుస్తోన్న వందేభారత్ సర్వీసులను పశ్చిమగోదావరి వాసులు ఎక్కాలంటే.. రాజమండ్రి లేదా విజయవాడ వెళ్లాల్సి వస్తోంది. దీంతో మాంచి రద్దీగా ఉండే విశాఖపట్నం-సికింద్రాబాద్ వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌ను తాడేపల్లిగూడెం లేదా ఏలూరు స్టేషన్ స్టాప్ ఇవ్వాలన్న ప్రతిపాదనలను ఇవ్వగా.. సికింద్రాబాద్ రైల్వే డివిజన్ దీనికి అనుమతి నిరాకరించింది. ఇక అటు చెన్నై-విజయవాడ వందేభారత్ రైలుకి.. బెజవాడ స్టేషన్‌లో ఉంచేందుకు ప్లాట్‌ఫార్మ్ ఇబ్బందులు తలెత్తడంతో.. ఈ సర్వీసును భీమవరం వరకు పొడిగించడానికి చెన్నై డివిజన్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో జూలై నెల నుంచి భీమవరం నుంచి చెన్నై వయా విజయవాడ మీదుగా వందేభారత్ పరుగులుపెట్టనుంది.

చెన్నై-విజయవాడ వందేభారత్ ఎక్స్‌ప్రెస్.. ఉదయం సెంట్రల్ రైల్వేస్టేషన్‌లో 5.30 గంటలకు బయల్దేరి.. మధ్యాహ్నం 12.10 గంటలకు విజయవాడ చేరుకుంటుంది. ఇక అక్కడ నుంచి తిరిగి మధ్యాహ్నం 3.20 గంటలకు చెన్నై ప్రయాణం అవుతుంది. వచ్చే సమయానికి.. వెళ్లే సమయానికి మధ్య దాదాపు 3 గంటల వ్యవధి ఉండటం.. వందేభారత్ కంటూ ప్రత్యేకంగా ఒక ప్లాట్‌ఫార్మ్ కేటాయించాల్సిన అవసరం ఉండటం.. రద్దీగా ఉండే బెజవాడ డివిజన్ రైల్వే అధికారులకు ఇబ్బందిగా మారిందట. విజయవాడ నుంచి భీమవరానికి గంట ప్రయాణం పట్టే అవకాశం ఉండటంతో.. ఈ వందేభారత్ రైలును అక్కడ వరకు పొడిగించాలని నిర్ణయానికి వచ్చారట.

భీమవరం నుంచి మధ్యాహ్నం 2 గంటలకు వందేభారత్ బయల్దేరేలా షెడ్యూల్ రెడీ చేస్తున్నారట. షెడ్యూల్‌లో చిన్నచిన్న మార్పులు ఉన్నప్పటికీ.. వందేభారత్ రైలును చెన్నై సెంట్రల్ రైల్వేస్టేషన్‌కి రాత్రి 10 గంటలకు చేరుకునేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు రైల్వే అధికారులు. భీమవరం వరకు వందేభారత్ రైలు అందుబాటులోకి వస్తే.. పశ్చిమగోదావరి జిల్లా వాసులకు కాస్త ఊరట లభిస్తుందని చెప్పొచ్చు. ఈ రైలు పగటిపూట ప్రయాణిస్తుంది కాబట్టి.. ఒంగోలు, నెల్లూరు మీదుగా చెన్నై వెళ్లే ప్రయాణికులకు, వ్యాపారులకు ఇది కలిసొచ్చే అంశం. కాగా, ఈ వందేభారత్ సామర్థ్యానికి తగ్గట్టుగా ఇప్పటికే రైల్వే శాఖ ట్రాక్ పునరుద్ధరణ పనులను వేగంగా పూర్తి చేసింది.

# అనుమతులు లేని నిర్మాణాలపై కఠిన చర్యలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మండలంలో దార్లపూడి గ్రామంలో అనుమతుల్లేకుండా నిర్మాణాలు చేపడుతున్నారు. పంచాయతీ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడంతో ఈ తంతు కొనసాగుతుందనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

వివరాల్లోకి వెళ్తే ఎస్.రాయవరం మండలం దార్లపూడి గ్రామ ప్రధాన పంట కాలువ మదుం వద్ద సర్వే నెంబర్ 172 వ్యవసాయ భూమిగా రికార్డులలో నమోదై ఉంది. గత కొన్ని రోజులుగా ఎటువంటి అనుమతులు లేకుండా,వ్యవసాయ భూమిని కన్వర్షన్ కూడా చేయకుండా ఈ సర్వే నెంబర్ గల భూమిలో నిర్మాణం చేపడుతుండటంతో స్థానిక యువకులు ఈ విషయంపై జిల్లా కలెక్టర్ కి తెలియజేయడంతో పాటుగా నూతన ప్రభుత్వం ఏర్పడ్డాక మొదటిసారిగా నిర్వహించిన పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సెల్ సిస్టమ్ లో ఫిర్యాదు చేయడంతో పంచాయతీ అధికారులు తక్షణమే స్పందించి కట్టడం వద్దకు వచ్చి యజమానులని ప్లాన్ అప్రూవల్ పత్రాలను చూపించమనడంతో తామేమీ దరఖాస్తు చేసుకోలేదని చెప్పడంతో నిర్మాణాన్ని అక్రమంగా నిర్మాణంగా ధ్రువీకరించి వెంటనే నిలిపివేయాలని ఆదేశించారు.అదే విధంగా స్థానిక యువకులు కొన్ని వందల సంవత్సరాలుగా తమ పూర్వీకులు నుంచి ఆ భూమిలో వ్యవసాయం చేసుకుంటున్నామని, ఆవులను, గేదెలను అక్కడే ఉన్న పశువుల పాకలో కడతామని అలాంటిది ఇప్పుడు వ్యవసాయ భూమిలో ఎటువంటి అనుమతులు లేకుండా చర్చ్ నిర్మాణం అక్రమంగా చేపడుతున్నారంటూ ఆరోపించారు. పంచాయితీలో అనేక చోట్ల ఇళ్ళు, దుకాణాలు నిర్మిస్తున్నా క్షేత్ర స్థాయిలో అధికారులు ఇళ్ల నిర్మాణాలు పరిశీలించకపోవడంతో అక్రమంగా నిర్మాణాలు సాగుతున్నాయని ఆరోపణలొస్తున్నాయి.

దార్లపూడి గ్రామంలో ప్రధాన పంట కాలువ మదుం వద్ద సర్వే నెంబర్ 172లో గల వ్యవసాయ భూమిలో ఎటువంటి అనుమతులు లేకుండా చర్చ్ ని నిర్మిస్తున్నారు. దీనిపై పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సెల్ సిస్టమ్ లో ఫిర్యాదు అందడంతో వెళ్లి పరిశీలించి తక్షణమే నిర్మాణం ఆపెయ్యాలని యజమానులను ఆదేశించాము.అలాగే ప్రార్థనా మందిరాలు నిర్మించడానికి జిల్లా కలెక్టర్ అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని తెలియపరిచాము.

# మూడు నమ్మకాలకు, ఆదివాసీలు బలి



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** మూఢనమ్మకాలకు ఆదివాసులు ఆధారపడి బలి అవుతున్న అధికారులు, ఆదివాసులకు అవగాహన కల్పించడం పూర్తిస్థాయిలో ,విఫలమవుతుందని గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి కూడ రాధాకృష్ణ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతూ: ఆదివాసి ప్రాంతంలో భూత వైద్యులకు నమ్మి అనేకమంది ఆదివాసులు బలి అవుతున్నారని, అవగాహన లోపంతో నాటువైద్యానికి, నమ్మి చిన్నపిల్లలు మొదలుకొని అనేకమంది మృత్యువాత పడిన సందర్భాలు అనేకం ఉందని , ఏదైనా ఒక గ్రామంలో ఒక ఘటన జరిగితే పత్రికల్లో ,టీవీల్లో వస్తే తప్ప అది కూడా రెండు మూడు రోజుల తర్వాత అధికారులు తీరిక చూసుకొని, గ్రామాల్లో పర్యటించడం, వైద్య సేవలు అందించడం. చేస్తున్నారు తప్ప వెంటనే స్పందించే పరిస్థితి లేదని వారన్నారు.

పెదబయలు మండలం చుట్టుమెట్ట గ్రామంలో జరిగిన ఘటనపై ఆ గ్రామ ఆదివాసులకు , అవగాహన కల్పించి అక్కడ వైద్య శిబిరం ఏర్పాటు చేయాలి, అలానే ఆదివాసి మారుమూల గ్రామాలకు మూడు నమ్మకాలపై అధికారులు. అవగాహన కల్పించాలని ,ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి అమర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోల్ బంక్ లీజుకై దరఖాస్తుల ఆహ్వానం



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** పాడేరు ఐటీడీఏ పరిధిలోని కొయ్యూరు మండలం, పిట్టా చలం గ్రామంలో నెలకొల్పిన హెచ్.పి.సి.ఎల్. పెట్రోలు పంపుల నిర్వహణ కొరకు గిరిజన ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు నుండి ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి వి అభిషేక్ సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ(ఐ.టి.డి.ఎ),పాడేరు పరిదిలో గల స్థానిక గిరిజనులు అయి తప్పనిసరిగా డిగ్రి అర్హత పొందిన, యువతి, యువకులు ధరఖాస్తు చేసుకోవచ్చు. పెట్రోల్ బంక్ నిర్వహణకు ఎంపిక కాబడిన అభ్యర్ధి రెండు సంవత్సర కాల వ్యవధి వరకు సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ(ఐ.టి.డి.ఎ),పాడేరు మరియు ఎంపిక కాబడిన అభ్యర్ధి మధ్య లీజు ఒప్పందం ఉంటుందన్నారు. లీజుదారుడు పూర్తిగా నిర్వహణ కొరకు పెట్టుబడి స్వయంగా సమకూర్చుకోవాలని చెప్పారు.ముందుగా సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ(ఐ.టి.డి.ఎ),పాడేరు వారికి ఏక మొత్తం డిపాజిట్ మొత్తం రూ. 5,00,000/- (రూ. ఐదు లక్షలు) చెల్లించాలను అన్నారు. అదేవిధంగా ప్రతి నెల అద్దె నిమిత్తం ఐ.టి.డి.ఎ,పాడేరు వారికీ మొదటి సంవత్సరం నెలకు అద్దె రూ. 50,000/-, రెండోవ సంవత్సరం నెలకు అద్దె రూ. 75,000/- అద్దె నిమిత్తం చేలించి పెట్రోలు బంక్ నిర్వహణ చేసుకోవలసి ఉంటుందన్నారు.అలాగే ధరఖాస్తు చేసుకొనే అభ్యర్ధి ధరఖాస్తు తో పాటు రూ.1,00,000/-(ఒక్క లక్ష రూపాయలు)బ్యాంకు డిమాండ్ డ్రాఫుట్ (డిడి) అందజేయాలన్నారు..ఎంపిక ప్రక్రియ పూర్తి అయిన వెంటనే ఎంపిక కానీ అభ్యర్ధి యొక్క డిమాండ్ డ్రాఫుట్ (డిడి) తిరిగి ఇవ్వడం జరుగుతుందన్నారు. పైన తెలిపిన అర్హతలు కలిగి పైన తెలిపిన ఆర్ధిక ఒప్పందలకు అంగీకరించిన అభ్యర్థులు 25.06.2024 నుండి 05.07.2024 సాయంత్రం 5 గంటల వరకు ధరఖాస్తు చేసుకోవచ్చు అభ్యర్ధుల ఎంపిక 08.07.2024న లాటరీ పద్ధతి లో ఎంపిక చేయబడు నని చెప్పారు. ధరఖాస్తులు సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ(ఐ.టి.డి.ఎ),పాడేరు నందు సమర్పించాలని పేర్కొన్నారు. ఇతర వివరాలు కొరకు 9440972048 ఫోన్ నెంబర్ లో సంప్రదించాలని స్పష్టం చేశారు.

# "ప్రజా సమస్యల పరిష్కార వేదిక "కు 72 వినతులు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కు 72 వినతులు వచ్చాయని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. సోమవారం జివిఎంసి ప్రధాన కార్యాలయం లోని పాత సమావేశ మందిరం లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమములో, నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, జివిఎంసి కమీషనర్ సిఎం సాయికాంత్ వర్మ హజరై ప్రజల నుండి అర్జీలను/ఫిర్యాదులను స్వీకరించారు.

ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి జివిఎంసి కి సంబంధించి 72 అర్జీలు స్వీకరించడం జరిగిందని తెలిపారు. అందులో ముఖ్యంగా రెండవ జోన్ కు 06, 3వ జోన్ కు 18, నాలుగవ జోన్ కు 05, 5వ జోన్ కు 12, ఆరవ జోనుకు 16, ఏడవ జోన్ కు 01, 8వ జోన్ కు 06, జివిఎంసి ప్రధాన కార్యాలయానికి 08 ఫిర్యాదులు అందాయని తెలిపారు. అలాగే జివిఎంసి పరిపాలన విభాగానికి 05, రెవెన్యూ విభాగమునకు 07, పట్టణ ప్రణాళిక విభాగమునకు 36, ఇంజినీరింగు విభాగమునకు 22, యు సి డి విభాగానికి 02 కలిపి మొత్తంగా 72 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు.

ఈ ఫిర్యాదులకు సంబంధించిన విభాగాధిపతులు ప్రజలు పెట్టుకున్న అర్జీలను/ఫిర్యాదులను నిర్ణీత సమయం లో పరిష్కరించాలని జివిఎంసి కమిషనరు అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ (డెవలప్ మెంట్) కె.ఎస్.విశ్వనాథన్, డా.వై.శ్రీనివాసరావు, డా.వి.సన్యాసి రావు, అందరు పర్యవేక్షక ఇంజినీర్లు, ఎగ్జామీనర్ ఆఫ్ అకౌంట్స్ వాసుదేవ రెడ్డి, చీఫ్ సిటీ ప్లానరు సురేష్ కుమార్, ప్రధాన వైద్యాదికారి డా.నరేష్ కుమార్, ఎఫ్.ఎ & ఎ.ఓ మల్లికాంబ, డిసి(రెవెన్యూ) శ్రీనివాసరావు, సెక్రటరీ పి.నల్లన్నయ్య, డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ ఎం.దామోదరరావు, యుసిడి పి.ఒ డి.లక్ష్మి, డిపిఓ చంద్రిక, ఆర్.ఎఫ్.ఒ హనుమంతురావు, సివిఒ డా.ఎన్.కిషోర్, బయోలజిస్ట్ సాంబమూర్తి, కార్యనిర్వాహక ఇంజినీర్లు, యుసిడి, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పుస్తకాలు, స్కూల్ బ్యాగ్ లు అందజేత



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** స్థానిక తగరపువలస పరిధి కొండపేట జీవీఎంసీ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు సోమవారం పుస్తకాలు, స్కూల్ బ్యాగ్ లు అందజేసే కార్యక్రమం జరిగింది. నేను బడికి పోతాను కార్యక్రమం లో భాగం గా జరిగిన కార్యక్రమం కు ముఖ్య అతిధిగా హాజరైన తెలుగుదేశం సీనియర్ నాయకులు కొప్పల రమేష్ విద్యార్థులకు బ్యాగ్ లు పుస్తకాలు అందజేశారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ నూతనం గా ఏర్పడిన కూటమి ప్రభుత్వం విద్యాభివృద్ధికి అధిక ప్రాధాన్యతను ఇస్తూ ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ తీరును మెరుగు పరుస్తున్నదని కావున దీన్ని దృష్టి లో ఉంచుకొని తల్లి తండ్రులు తమ పిల్లలను క్రమం తప్పకుండా ప్రభుత్వ పాఠశాలల కు పంపాలని కోరారు. కార్యక్రమం లో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లా పోలీసు కార్యలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన 22 ఫిర్యాదు లలో ఆస్తి తగాదాలు, కుటుంబ కలహాలు మరియు చీటింగ్ తదితర ఫిర్యాదులు అందాయి. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ నేరుగా ఫిర్యదుదారుల నుండి అర్జీలను స్వీకరించి, ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ కె.విమురళీకృష్ణ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎస్.బి డీఎస్పీ బి.అప్పారావు, ఎస్సై టి.దివ్య పాల్గొన్నారు.

## విద్యార్థులకు దంత పరీక్షలు



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** స్థానిక పొట్టి శ్రీరాములు జీవీఎంసీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సోమవారం ఉచిత దంత పరీక్షలు నిర్వహించడం జరిగింది. దీనిలో పాల్గొన్న అనిట్స్ దంత వైద్య కళాశాలపిజి విద్యార్థులు, ఇంటర్న్ దంత వైద్యులు సుమారు 240 మంది విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహించారు. దంత సమస్య తో బాధపడుతున్న విద్యార్థులను దంత వైద్య శాల కు పంపారు. కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చెట్టి సింహాచలం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమం లోవైద్యులు ప్రహర్ష్, వి పిన్, కీర్తన, మనీషా, సిబ్బంది, ఉపాధ్యాయులు అల్లాడ శ్రీనివాసరావు, వెంకటరావు, రామకృష్ణ సుజాత, నయీమ్ తదితరులు పాల్గొన్నారు.

## రైళ్ల రద్దు మరియు ఉపసంహరణ స్టాపేజ్

జబల్‌పూర్ డివిజన్, వెస్ట్ సెంట్రల్ రైల్వేలో డబ్లింగ్‌కు సంబంధించి మలేడి & మహదేయోఖేడి స్టేషన్లలో ప్రీ-నాన్-ఇంటర్ లాకింగ్ పనుల కారణంగా, ఈ క్రింది రైళ్లు రద్దు చేయబడ్డాయి మరియు దిగువ సూచించిన విధంగా ఉపసంహరణ స్టాపేజ్ చేయబడ్డాయి:-

**రద్దు:** 1. 27.06.2024 & 04.07.2024 తేదీలలో విశాఖపట్నం నుండి బయలుదేరే రైలు నం. 18573 విశాఖపట్నం-భగత్ కి కోఠి వీక్లీ ఎక్స్‌ప్రెస్ రద్దు చేయబడుతుంది

2. 29.06.2024 & 06.07.2024 తేదీలలో భగత్ కీ కోఠి నుండి బయలుదేరే రైలు నం. 18574 భగత్ కి కోఠి - విశాఖపట్నం వీక్లీ ఎక్స్‌ప్రెస్ రద్దు చేయబడుతుంది.

3. 05.07.2024, 06.07.2024 & 09.07.2024 తేదీలలో విశాఖపట్నం నుండి బయలుదేరే రైలు నం. 20807 విశాఖపట్నం-అమృతసర్ హిరాకుడ్ ఎక్స్‌ప్రెస్ రద్దు చేయబడుతుంది.

4. రైలు నెం. 20808 అమృత్‌సర్ - విశాఖపట్నం హిరాకుడ్ ఎక్స్‌ప్రెస్ 06.07.2024, 07.07.2024 & 10.07.2024 తేదీలలో అమృత్‌సర్‌లో బయలుదేరుతుంది.

స్టాపేజ్ ఉపసంహరించబడింది:

1. 25.06.2024, 28.06.2024, 28.06.2024, 29.06.2024 & 02.47. తేదీల్లో మలేడి స్టేషన్‌లో రైలు నం. 20807 విశాఖపట్నం-అమృతసర్ హిరాకుడ్ ఎక్స్‌ప్రెస్‌కు స్టాపే ఉపసంహరించబడింది.

ప్రజలు మార్పులను గమనించి తదనుగుణంగా వ్యవహరించాలని అభ్యర్థించారు.

# లివర్ ఆరోగ్యంగా ఉండాలంటే రోజూ ఆకుకూరలు తినాలి



లివర్ మన శరీరంలో అత్యంత ముఖ్యమైన భాగం. లివర్ మన శరీరంలోని వ్యర్థాలను తొలగిస్తుంది. జీర్ణక్రియను ప్రోత్సహిస్తుంది. తిన్న ఆహారం జీర్ణం అవ్వాలన్నా, శరీరానికి శక్తి సరిగ్గా అందాలన్నా, విష పదార్థాలు బయటికి వెళ్లాలన్నా లివర్ సరిగ్గా పని చేయాలి. ముఖ్యంగా శరీరంలో ఏర్పడే ఇన్ఫెక్షన్లు, కొవ్వులు, రక్తంలోని చక్కెర స్థాయిలను కూడా లివర్ నియంత్రిస్తుంది. ఇది దాదాపు 500 రకాలకు పైగా క్రియలను నిర్వర్తిస్తుంది. మన శరీరం నుంచి వ్యర్థాలను తొలగించే లివర్‌ను డీటాక్స్ చేయడం చాలా ముఖ్యం. లివర్ డీటాక్స్ ద్వారా లివర్, శరీరం నుంచి విష పదార్థాలు తొలగుతాయి. లివర్‌ను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తే.. అనేక ఆరోగ్య సమస్యలు దూరం అవుతాయి.

మనం ఆరోగ్యంగా ఉండటానికి, లివర్‌ను హెల్తీగా ఉంచుకోవడం చాలా ముఖ్యమని ప్రముఖ పోషకాహార నిపుణురాలు నితికా తన్వర్ అన్నారు. కొన్ని ఆహార పదార్థాలతో లివర్‌ను క్లీన్ చేయవచ్చు. లివర్ ఆరోగ్యంగా ఉండాలంటే జంక్ ఫుడ్స్, ప్రాసెస్డ్ ఫుడ్ సోడా, ఆల్కహాల్, ఇతర కార్బోనేటెడ్ పానీయాలకు దూరంగా ఉండాలి. లేదంటే తీవ్రమైన కాలేయ సమస్యలు, ఊబకాయం, ఫ్యాటీ లివర్ లాంటి సమస్యలు వస్తాయి. వీటిని నిర్లక్ష్యం చేస్తే సిర్రోసిస్‌కు దారి తీస్తుంది. లివర్ ఆరోగ్యానికి ఆహారం, పానీయాల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి.

**ఆకు కూరలు..** ఆకు కూరల్లో క్లోరోఫిల్ ఉంటుంది, దీనికి క్లెన్సింగ్ గుణాలు ఉన్నాయని పోషకాహార నిపుణురాలు నితికా తన్వర్ అన్నారు. క్లోరోఫిల్ రక్తప్రవాహం నుంచి విష పదార్థాలను గ్రహిస్తుందని అన్నారు. ఆకు కూరలు కడుపులో లైట్‌గా ఉంటాయి. ఇవి జీర్ణం కావడానికి ఎలాంటి ఇబ్బంది ఉండదు. మీ డైట్‌లో తరచుగా పాలకూర, కాలే, కొత్తిమీరు తీసుకుంటే.. లివర్ డీటాక్స్ అవుతుంది.

**సిట్రస్ పండ్లు..** సిట్రస్ పండ్లలో విటమిన్ సీ పుష్కలంగా ఉంటుంది. ఇది డీటాక్సిఫికేషన్‌కు సహాయపడుతుంది. ద్రాక్ష, ఆరెంజ్, నిమ్మకాయలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి ఇన్ఫ్లమేషన్‌ను తగ్గించి, లివర్‌ను రక్షిస్తాయి. బ్లూబెర్రీస్, క్రాన్‌బెర్రీస్‌లో ఉండే.. ఆంథోసైనిన్‌లు యాంటీఆక్సిడెంట్స్‌గా పనిచేస్తాయి.

**వెల్లుల్లి..** వెల్లుల్లిలో యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు పుష్కలంగా ఉన్నాయి. ఇవి శరీరం నుంచి విషపదార్థాలను తొలగించడానికి సహాయపడతాయి. వెల్లుల్లిలో ఉండే సెలీనియం, లివర్‌ను డీటాక్స్ చేసే ఎంజైమ్‌లను యాక్టివ్ చేస్తుంది.

**క్రూసిఫెరస్ కూరగాయలు..** మన శరీరం శుభ్రంగా ఉండటానికి ఫైబర్ చాలా అవసరం. క్రూసిఫెరస్ కూరగాయలలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది శరీరం నుంచి టాక్సిన్స్, క్యాన్సర్ కారకాలను బయటకు పంపడంలో సహాయపడుతుంది. మీ లివర్ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి, మీ డైట్‌లో క్యాబేజీ, బ్రోకలీ, కాలీఫ్లవర్, బ్రస్సెల్స్ స్ప్రౌట్స్ వంటి కూరగాయలను తీసుకోండి. వీటిలో ఉండే పోషకాలు లివర్‌ను క్లీన్ చేసే ఎంజైమ్స్‌ను ప్రేరేపిస్తాయి.

**ఆలివ్ ఆయిల్..** ఆలివ్ ఆయిల్ ఎంజైమ్‌ల యాంటీఆక్సిడెంట్ లక్షణాలను పెంచుతుందని అధ్యయనాలు వెల్లడించాయి. ఆలివ్ ఆయిల్ ఫ్యాటీ లివర్ సమస్య నుంచి రక్షణ కల్పిస్తుంది.

**పసుపు..** పసుపులో ఉండే కర్కుమిన్ లివర్ కణాలను రిపేర్ చేస్తుంది, టాక్సిన్‌లను తొలగిస్తుంది. కర్కుమిన్, లివర్ దెబ్బతినకుండా.. బైల్ ఉత్పత్తిని కూడా కాపాడుతుంది.

**నట్స్..** వాల్‌నట్‌లలో ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్, గ్లూటాతియోన్ అధికంగా ఉంటాయి. ఇవి సహజంగా లివర్‌ను శుభ్రపరచడానికి, లివర్ ఎంజైమ్ స్థాయిలను మెరుగుపరచడంలో సహాయపడతాయి.

# చక్కెర తినడం మానేస్తే.. ఎన్ని లాభాలో ..?



మన దేశ సంస్కృతిలో స్వీట్స్‌కు ప్రత్యేక స్థానం ఉంది. పుట్టిన రోజైనా, ఏదైనా ఫంక్షన్ అయినా, శుభకార్యం అయినా స్వీట్ లేకపోతే అసంపూర్తిగానే ఉంటుంది. మన ఆనందాన్ని స్వీట్స్‌తో సెలబ్రెట్ చేసుకుంటేనే మజా. కొందరికి, భోజనం తర్వాత స్వీట్ తినకపోతే.. కంప్లీట్ మీల్ ఫీలింగ్ రాదు. మరికొందరు స్వీట్స్ అంటే ప్రాణం ఇస్తారు. స్వీట్స్‌లో చక్కెర ఎక్కువ మొత్తంలో ఉంటుంది. కానీ, చక్కెర ఎక్కువగా తీసుకుంటే ఎన్నో ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని నిపుణులు చెబుతున్నారు. చక్కెరను స్వీట్ పాయిజన్ అని పిలుస్తారని నిపుణులు అంటున్నారు. చక్కెరలోక్యాలరీలు ఎక్కువగా ఉంటాయని, ఎటువంటి పోషకాలు ఉండవని పబ్మెడ్ వెల్లడించింది. చక్కెర ఎక్కవగా ఉండే.. ఆహార పదార్థాలు తీసుకుంటే శరీరానికి క్యాలరీలు ఎక్కువగా అందుతాయని, దీనివల్ల అధిక బరువు, డయాబెటిస్, హైపర్‌టెన్షన్ వంటి సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది.

చక్కెరను స్వీట్ పాయిజన్ అని ప్రముఖ న్యూట్రిషనిస్ట్ లవ్‌నీత్ బాత్రా అన్నారు. కానీ, చాలా మంది ఈ విషయాన్ని పట్టించుకోకుండా.. అధిక మొత్తంలో చక్కెర తీసుకుంటారని అన్నారు. పండ్లు, కూరగాయలలో ఉండే సహజ చక్కెర ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపదని లవ్‌నీత్ అన్నారు. స్వీట్స్, బేకరీ ఫుడ్స్, సాఫ్ట్ డ్రింక్స్ సిఫార్సు చేసిన దానికంటే.. ఎక్కువ చక్కెర శాతం ఉంటుందని తెలిపారు. ఇవి ఎక్కువగా తింటే.. ఎన్నో ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని లవ్‌నీత్ బాత్రా హెచ్చరించారు. చక్కెర తీసుకోవడం మానేస్తే ఎన్నో ఆరోగ్య ప్రయోజనాల కలుగుతాయని తెలిపారు.

**గట్ హెల్త్‌కు మంచిది..**

షుగర్ గట్‌లో ఇన్‌ఫ్లమేటరీ ప్రొఫైల్‌ను ప్రోత్సహిస్తుంది. ఇది మైక్రోబయోమ్‌ను దెబ్బతీస్తుంది. చక్కెర కారణంగా.. మంచి బ్యాక్టీరియా మరణించి, చెడు బ్యాక్టీరియా అధికం అవుతుంది. దీనివల్ల పేగుల ఆరోగ్యం దెబ్బతింటుంది. మీరు చక్కెరను తినడం మానేస్తే.. గట్ హెల్త్‌కు మంచిదని అన్నారు.

**ఎనర్జీ లెవల్స్ పెరుగుతాయి..**

షుగర్ ఎక్కువగా ఉండే.. ఆహారాలు రక్తంలో చక్కెర స్థాయిలను వేగంగా పెంచుతాయి. మీరు స్వీట్స్ తింటే.. కొంతసమయం ఎనర్జిటిక్‌గా ఫీలవుతారు. కానీ, ఈ ఫీలింగ్ చాలా తక్కువ సమయం మాత్రమే ఉంటుంది. దాని ప్రభావం తగ్గిన తర్వాత అలసటగా అనిపిస్తుంది. మీరు ఎనర్జీ లెవల్స్ ఎప్పుడు పడిపోకుండా ఉండాలంటే.. చక్కెర పదార్థాలకు దూరంగా ఉండండి.

**ఇమ్యూనిటీ పెరుగుతుంది..**

మీ డైట్‌లో షుగర్ స్కిప్ చేస్తే.. ఇమ్యూనిటీ పెరుగుతుందని పోషకాహార నిపుణురాలు లవ్‌నీత్ బాత్రా అన్నారు. చక్కెర ఎక్కువగా తీసుకుంటే.. దీర్ఘకాలకి ఇన్ఫ్లమేషన్‌కు కారణం అవుతుంది. ఇన్ఫ్లమేషన్ కారణంగా రోగనిరోధక శక్తి తగ్గుతుంది. మీరు చక్కెర ఎక్కువగా తీసుకుంటుంటే.. ఏడాది పొడవునా, జలుబు, ఫ్లూతో బాధపడతారు.

**స్కిన్ గ్లో అవుతుంది..**

ప్రాసెస్డ్ ఫుడ్, చక్కెర ఎక్కువగా ఉండే ఆహారం తీసుకుంటే.. వృద్ధాప్య ఛాయలు త్వరగా మొదలవుతాయి. మీరు ఎక్కువ కాలం యంగ్ లుక్‌తో ఉండాలనుకుంటే.. చక్కెరకు దూరంగా ఉండటం మంచిది.

ఇన్ఫ్లమేషన్ సమస్య దూరం అవుతుంది..

అధిక చక్కెర సైటోకిన్‌లను పెంచుతుంది, ఇవి ఇన్ఫ్లమేటరీ మాలిక్యూల్స్. ఇన్ఫ్లమేషన్ కారణంగా అనేక వ్యాధులకు గురయ్యే ప్రమాదం ఉంది. దీనికి దూరంగా ఉండటానికి చక్కెర తీసుకోవడం మానేయండి.

లివర్ ఆరోగ్యంగా ఉంటుంది..

మన లివర్ డైటరీ కార్బోహైడ్రేట్‌లను కొవ్వుగా మారుస్తుంది. మనం చక్కెర ఎక్కువగా తింటే.. లివర్‌లో కొవ్వు అధికంగా పేరుకుపోతుంది. దీని కారణంగా నాన్ ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ సమస్య వచ్చే ప్రమాదం ఉంది. దీని వల్ల ప్రాణానికే ముప్పు వాటిల్లే ప్రమాదం ఉంది. మన చక్కెర తినడం మానేస్తే.. లివర్ ఆరోగ్యానికి మేలు జరుగుతుంది.

# అరటిపండు తింటే థైరాయిడ్ కంట్రోల్‌లో ఉంటుందా..!

ఒక దశాబ్దకాలంగా థైరాయిడ్ సమస్య ఎక్కువుతోంది. ఇటీవల థైరాయిడ్ సమస్యతో బాధపడేవారి సంఖ్య బాగా పెరిగిపోయింది. అంచనా ప్రకారం, భారతదేశంలో దాదాపు 42 మిలియన్ల మంది ప్రజలు థైరాయిడ్ సమస్యతో బాధపడుతున్నారు. పురుషుల కంటే.. స్త్రీలలో థైరాయిడ్ వచ్చే ప్రమాదం 10 రెట్లు ఎక్కువ. ప్రతి 8 మంది మహిళల్లో ఒకరికి థైరాయిడ్ ఉంది. థైరాయిడ్ హార్మోను సవ్యంగా విడుదల్కైనప్పుడే శరీరంలో ప్రతి కణం సరిగ్గా పనిచేసి, జీవక్రియ పనితీరు బాగుంటుంది. థైరాయిడ్ హార్మోన్ విడుదలలో ఎప్పుడ్కైతే సమతుల్యం లోపిస్తుందో అప్పుడు ఇబ్బందులు తప్పవు. శ్వాసవ్యవస్థ, గుండె, నాడీ, జీర్ణవ్యవస్థ, సంతానోత్పత్తి వ్యవస్థ... ఇలా చాలా వాటిపై థైరాయిడ్ హార్మోన్ ప్రభావం ఉంటుంది. హైపోథలామస్, పిట్యూటరీ, థైరాయిడ్ వ్యవస్థలలో మార్పులు రావడం వల్ల థైరాయిడ్ గ్రంథి పనితీరులో మార్పులు వచ్చి.. హైపర్ థైరాయిడిజమ్, హైపోథైరాయిడిజం వంటి సమస్యలు వస్తాయి.

థైరాయిడ్ కారణంగా బరువు పెరగడం లేదా తగ్గడం, జుట్టు రాలడం, అలసట, నెలసరి సక్రమంగా రాకపోవడం, గర్భం దాల్చకపోవడం.. వంటి ఎన్నో సమస్యలు ఎదురవు తుంటాయి. థైరాయిడ్ సమస్యకు దూరంగా ఉండటానికి, థైరాయిడ్ ఉంటే కంట్రోల్‌లో ఉంచుకోవాలంటే.. లైఫ్‌స్టైల్ మార్పులు చేసుకుని, మంచి ఆహారం తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు.

**ప్రొబయోటిక్స్..** ప్రొబయోటిక్స్ థైరాయిడ్ సమస్యకు చెక్ పెడతాయని నిపుణులు చెబుతున్నారు. ఇవి డైరీ ఉత్పత్తులలో ఎక్కువగా లభిస్తాయి. . ప్రొబయోటిక్స్‌తో డిప్రెషన్, మానసిక ఒత్తిడి సమస్యలకు చెక్ పెట్టవచ్చు. ఆనందంగా ఉండడానికి ప్రొబయోటిక్స్ ఆహారం కీలక పాత్ర పోషిస్తుందని పోషకారహార నిపుణులు



అంటున్నారు. ఒత్తిడి తగ్గితే.. చాలా వరకు థైరాయిడ్ కంట్రోల్‌లో ఉంటుంది.

**కుంకుమపువ్వు..** రాత్రంతా నానబెట్టిన కుంకుమపువ్వు నిద్రలేవగానే తీసుకుంటే థైరాయిడ్ సమస్యలు ఉన్నవారికి.. మూడ్ స్వింగ్స్ కంట్రోల్‌లో ఉంటాయి. ఇది నెలసరి సమయంలో పొత్తికడుపు నొప్పి, పీఎంఎస్ నుంచి ఉపశమనాన్ని ఇస్తుంది. హైపోథైరాయిడ్ కారణంగా చాలా మంది బరువు పెరుగుతారు. కుంకుమ పువ్వు తీసుకుంటే బరువు కంట్రోల్‌లో ఉంటుంది. దీనిలో అమైనో యాసిడ్స్ మెండుగా ఉంటాయి. మీరు పడుకునే ముందు ఒక గ్లాసు కుంకుమపువ్వు పాలు తాగితే మంచిది.. ఇది మీకు కాల్షియం, ప్రొటీన్‌లను అందిస్తుంది.

**అయోడిన్ డైట్..** థైరాయిడ్ పనితీరుకు తగినంత మొత్తంలో అయోడిన్ అవసరం. అయోడిన్ థైరాయిడ్ హార్మోన్ల ఉత్పత్తికి సహాయపడుతుంది. ట్రై అయోడో థైరోనిన్ (T3), థైరాక్సిన్ (T4)థైరాయిడ్ హార్మోన్లలో అయోడిన్ ఉంటుంది. అయోడిన్ లోపం కారణంగా థైరాయిడ్ సమస్యకు దారి తీస్తుంది. మీ ఆహారంలో పాలు, పెరుగు, చీజ్, గుడ్లు, , అయోడైజ్డ్ ఉప్పు, రొయ్యలు వంటి ఆహారం తీసుకోవాలి.

**సెలీనియం** : సెలీనియం ఎక్కువగా ఉండే ఎల్లోఫిన్ ట్యూనా, బీఫ్ లివర్, గుడ్లు మొదలైన వాటిని ఆహారంలో చేర్చుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. సెలీనియం %u%4ని శరీరంలోని హార్మోన్లతో సమతుల్యం చేయడంలో సహాయపడుతుంది.

**అరటిపండు..** రోజూ అరటిపండు తింటే.. థైరాయిడ్ సమస్య కంట్రోల్‌లో ఉంటుంది. అరటిపండులో అయోడిన్ పుష్కలంగా ఉంటుంది. అయోడిన్ శరీరంలో T4ని T3గా యాక్టివ్ చేయడానికి అవసరం.

**ఐరన్..** శరీరంలో ఐరన్ లోపం హిమోగ్లోబిన్ ఉత్పత్తిని ప్రభావితం చేస్తుంది. దీని కారణంగా శరీరంలోని వివిధ హార్మోన్ల స్థాయి పెరగడం, తగ్గడం వంటి సమస్యలు వస్తాయి. థైరాయిడ్ హార్మోన్ T4ని T3గా మార్చడానికి థైరాయిడ్‌కు ఐరన్ అవసరం. మీ డైట్‌లో ఐరన్ పుష్కలంగా ఉండే ఆకుపచ్చ కూరగాయలు, లివర్, అంజీర్, ఖర్జూరం వంటి ఆహారం చేర్చుకోండి.

**చేతి దగ్గర ఇలా చేయండి..** మీకు థైరాయిడ్ సమస్య ఉంటే.. మీ చూపుడు వేలు, బొటనవేలు మధ్య కనెక్టింగ్ పాయింట్ దగ్గర నెమ్మది నొక్కండి. మీ రెండు చేతులపై 20-50 సార్లు రిపీట్ చేయాలి. ప్రతి రోజూ దీన్ని ప్రాక్టిస్ చేస్తే థైరాయిడ్ కంట్రోల్‌లో ఉంటుంది. దీనితో పాటు అనులోమ-విలోమ ప్రాణాయామం, ఉజ్జయి ప్రాణాయామం ప్రాక్టిస్ చేయండి.

**ప్రశాంతంగా నిద్రపోండి..** థైరా యిడ్‌తో బాధపడేవారికి గాఢనిద్ర ఔషధంలా పనిచేస్తుందని నిపుణులు చెబుతున్నారు. మంచి నిద్ర కాలేయాన్ని డీటాక్స్ చేయడంలో సహాయపడుతుంది, ఇది థైరాయిడ్ హార్మోన్లను బ్యాలెన్స్ చేయడంలో సహాయపడుతుంది.

**ఈ ఆహారాలు వద్దు..**

సోయా ఆహారాలు: టోఫు, టేంపే, ఎడామామ్. కొన్ని కూరగాయలు: క్యాబేజీ, బ్రోకలీ, కాలే, కాలీఫ్లవర్, పాలకూర. పండ్లు, దుంపలు: చిలగడదుంపలు, కాసావా, పీచెస్, స్ట్రాబెర్రీలు. గింజలు, విత్తనాలు: మిల్లెట్, పైన్ గింజలు, వేరుశెనగ.

# శీతాకాలంలో మీ రక్తపోటు ఎందుకు పెరుగుతుంది?



నేటి చురుకైన జీవనశైలిలో, ఆఫీసులో పై అధికారుల ఒత్తిడి, కుటుంబ నిర్వహణ, పిల్లల చదువులు, సమయ పాలన, డబ్బు సమస్యలు, వృద్ధ తల్లిదండ్రులను చూసుకోవడం వంటి అనేక సమస్యలు మీ జీవితంలో వరుసలో ఉంటాయి. భారతీయ మధ్యతరగతిలో చాలా మంది తమ దైనందిన జీవితంలో ఇటువంటి సమస్యలను ఎదుర్కొంటూ ప్రతిరోజూ గడుపుతున్నారు. ఇది డిప్రెషన్ మరియు అధిక రక్తపోటుకు కారణమవుతుంది. ఇది గుండె సమస్యలకు దారితీస్తుంది.

దీన్ని నివారించడానికి, మన రోజువారీ జీవితంలో కొన్ని చిన్న ఆరోగ్యకరమైన అలవాట్లను పాటిస్తే సరిపోతుంది. మాత్రల సహాయం లేకుండా మీ రక్తపోటును నియంత్రణలోకి తీసుకురావడానికి ఈ శీతాకాలంలో మీరు ఏమి చేయవచ్చు.

అధిక రక్త పోటు ఉష్ణోగ్రతలో తగ్గుదల అనేక ఆరోగ్య పరిస్థితుల లక్షణాలను మరింత తీవ్రతరం చేస్తుంది. రోగనిరోధక శక్తి తక్కువగా ఉండటం, కీళ్ల నొప్పులు మరియు ఉబ్బసం, ఈ ఆరోగ్య సమస్యలన్నీ శీతాకాలంలో ఎక్కువగా కనిపిస్తాయి. చల్లని వాతావరణంలో చాలా మందిని ఇబ్బంది పెట్టే మరో ఆరోగ్య సమస్య అధిక రక్తపోటు. బయట ఉష్ణోగ్రత తగ్గడం మొదలవుతుంది, ఇప్పటికే అధిక రక్తపోటు సమస్యలతో బాధపడుతున్న వ్యక్తుల రక్తపోటు స్థాయి పెరుగుతుంది. వృద్ధుల్లో ఈ సమస్య ఎక్కువగా ఉంటుంది. ఇది గుండెపోటు మరియు గుండె సమస్యల ప్రమాదాన్ని మరింత పెంచుతుంది.

చల్లని వాతావరణం రక్తపోటు స్థాయిలను ఎందుకు పెంచడానికి దారితీస్తుంది? చల్లని వాతావరణం రక్త నాళాలు మరియు ధమనులను పరిమితం చేస్తుంది. దీని కారణంగా, శరీరంలోని వివిధ భాగాలకు రక్తాన్ని రవాణా చేయడానికి ఎక్కువ శక్తి అవసరమవుతుంది. ఫలితంగా, రక్తపోటు పెరుగుతుంది.

వైద్యుడిని ఎప్పుడు సంప్రదించాలి? తేమ, వాతావరణ పీడనం, మేఘావృతం లేదా గాలి వంటి వాతావరణంలో ఆకస్మిక మార్పుల వల్ల కూడా రక్తపోటు ప్రభావితమవుతుంది. రక్తపోటులో వాతావరణ సంబంధిత వైవిధ్యం 65 ఏళ్లు పైబడిన వారిలో సర్వసాధారణం. అదనంగా, శీతాకాలంలో బరువు పెరగడం మరియు శారీరక శ్రమ లేకపోవడం రక్తపోటు స్థాయిలను పెంచడానికి దోహదం చేస్తుంది. చలికాలంలో రక్తపోటులో ఏదైనా మార్పు కనిపిస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించండి. మీ రక్తపోటును సాధారణ స్థితికి తీసుకురావడానికి కొన్ని ఇతర మార్గాలు ఉన్నాయి.

ఆల్కహాల్ మరియు కెఫిన్ మానుకోండి చలికాలంలో ఎక్కువగా ఆల్కహాల్ తాగడం వల్ల మీ శరీరంలోని వేడి త్వరగా తగ్గిపోతుంది. ఇది శరీరం యొక్క కోర్ ఉష్ణోగ్రతను తగ్గిస్తుంది మరియు మీకు చల్లగా అనిపిస్తుంది. దీనివల్ల రక్తనాళాలు కుంచించుకుపోయి రక్తపోటు పెరుగుతుంది. మీరు ఎల్లప్పుడూ ఇంటి లోపల ఉన్నప్పటికీ, మీ ఆల్కహాల్ మరియు కెఫిన్ తీసుకోవడం పరిమితం చేయడం ముఖ్యం. ప్రతిరోజూ 2 కప్పుల కాఫీ మరియు 1 కప్పు ఆల్కహాల్ సరిపోతుంది. మరియు గుండె నాళాలలో రక్త ప్రవాహం సక్రమంగా ఉండటం అవసరం. సిగరెట్‌లోని నికోటిన్, వైన్‌లోని ఆల్కహాల్, టీ, కాఫీలలో ఉండే కెఫిన్ గుండెలో రక్తపోటును పెంచుతాయి. దీని వల్ల అధిక రక్తపోటు, గుండె దడ, ఆకస్మికంగా తల తిరగడం మరియు చెమటలు పట్టడం వంటివి జరుగుతాయి.

రెండు మూడు లేయర్లుగా ఉండే దుస్తులు ధరించండి ఒక మందపాటి జాకెట్ ధరించడానికి బదులుగా, లేయర్లలో డ్రెస్సింగ్ ప్రయత్నించండి. లేయర్‌లుగా ఉండే దుస్తులు వేసుకోవడం వల్ల చలిని దూరం చేస్తుంది మరియు వెచ్చగా అనిపించేలా చేస్తుంది. మందపాటి జాకెట్ వేసుకుంటే శరీరం తేలికగా వేడిని కోల్పోతుంది. ఇది మీకు చల్లగా అనిపిస్తుంది మరియు మీ రక్తపోటు స్థాయిని పెంచుతుంది. అలాగే, చల్లని రోజులలో మీ చర్మాన్ని కనిష్టంగా బహిర్గతం చేయడానికి ప్రయత్నించండి. ఇది చర్మం పొడబారకుండా కూడా సహాయ పడుతుంది.

కాలానుగుణ పండ్లు మరియు కూరగాయలు తినండి మీ రక్తపోటు స్థాయిలను నిర్వహించడంలో మీ ఆహారం ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ఆరోగ్యకరమైన మరియు పోషకమైన ఆహారం తీసుకోవడం వల్ల మీ రక్తపోటు లక్షణాలను అదుపులో ఉంచుకోవచ్చు. మీకు ఇప్పటికే అధిక రక్తపోటు ఉన్నట్లయితే, ఎక్కువ కూరగాయలు, పండ్లు, తక్కువ కొవ్వు పాల ఉత్పత్తులు మరియు సన్నని మాంసాలు, చేపలు మరియు తృణధాన్యాలు మితమైన మొత్తంలో తినండి.


మధ్యస్తంగా వ్యాయామం చేయండి అధిక రక్తపోటు ఉన్నవారికి మితమైన వ్యాయామం సిఫార్సు చేయబడింది. మీ శరీరంపై అధిక ఒత్తిడిని ఉంచడం వల్ల శరీరం అవసరమైన దానికంటే ఎక్కువ చెల్లించేలా చేస్తుంది మరియు మీ సమస్యలను అనవసరంగా పెంచుతుంది. రక్తంలో చక్కెర స్థాయిలు, అధిక రక్తపోటు మరియు ఊబకాయం ఒకదానికొకటి సంబంధం కలిగి ఉంటాయి. ఊబకాయం పెరిగితే చక్కెర స్థాయిలు, రక్తపోటు పెరుగుతాయి. ఉదయం పూట కనీసం 15 నిమిషాలు వ్యాయామం చేయడం చాలా ముఖ్యం. అదేవిధంగా ప్రకృతిని ఆస్వాదిస్తూ 20 నిమిషాల పాటు నడవడం మంచిది. ఇది మన శరీర బరువును అదుపులో ఉంచుతుంది మరియు రక్తపోటును స్థిరంగా ఉంచుతుంది.

# డెంగ్యూ వ్యాధికి మందు బొప్పాయి ఆకుల రసం ..!

దోమల వల్ల అనేక రకాల వ్యాధులు వ్యాపిస్తాయి కానీ అత్యంత ప్రమాదకరమైనది డెంగ్యూ జ్వరం. ఈ వ్యాధిలో, ఒక వ్యక్తి శరీరంలో ప్లేట్‌లెట్ల సంఖ్య వేగంగా తగ్గడం ప్రారంభమవుతుంది. అటువంటి పరిస్థితిలో, రోగి తీసుకునే ఆహారాన్ని జాగ్రత్తగా చూసుకోవడం చాలా ముఖ్యం.

శరీరంలో ప్లేట్‌లెట్లను పెంచడానికి, మీరు మీ ఆహారంలో కొన్ని రసాలను చేర్చుకోవచ్చు, ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుందని నిరూపించవచ్చు. ప్లేట్‌లెట్లను పెంచడానికి బొప్పాయి ఆకుల రసం అత్యంత ప్రభావవంతమైన ఔషధంగా పరిగణించబడుతుంది. డెంగ్యూ చికిత్సకు బొప్పాయి ఆకుల రసం నిజంగా ప్రభావవంతంగా ఉంటుందా లేదా అది కేవలం పుకారు కాదా అని తెలుసుకుందాం.

**శాస్త్రీయ కారణం** : నేషనల్ సెంటర్ ఫర్ బయోటెక్నాలజీ ఇన్ఫర్మేషన్‌లో ఇటీవల ప్రచురించిన ఒక నివేదిక ప్రకారం, డెంగ్యూ జ్వరాన్ని నివారించడంలో బొప్పాయి ఆకులను ఉపయోగించడం ప్రభావవంతంగా ఉంటుంది. డెంగ్యూ దోమ కాటుకు గురైన 45 ఏళ్ల రోగిపై పరిశోధకులు తమ అధ్యయనాన్ని రూపొందించారు. రోగికి ఐదు రోజుల పాటు ప్రతిరోజూ ఉదయం మరియు సాయంత్రం బొప్పాయి ఆకుల రసం ఇవ్వబడింది. చికిత్సకు ముందు రోగి యొక్క రక్త పరీక్షలో, తక్కువ సంఖ్యలో ప్లేట్‌లెట్లు, తెల్ల రక్త కణాలు మరియు న్యూట్రోఫిల్స్ కనుగొనబడ్డాయి. కానీ ఐదు రోజుల పాటు బొప్పాయి రసం ఇవ్వడంతో రోగికి ప్లేట్‌లెట్స్ పెరిగాయి. డెంగ్యూపై బొప్పాయి ఆకులు ప్రభావవంతంగా ఉన్నాయని



పరిశోధకులు చెబుతున్నారు. వైరల్ వ్యాధుల చికిత్సలో కూడా దీనిని ఉపయోగించవచ్చు.

**బొప్పాయి ఆకుల రసంతో ప్లేట్‌లెట్స్ ఎలా పెరుగుతాయి:** కార్పెంటైన్, విటమిన్ సి, ఫైబర్, ఫోలేట్ మరియు విటమిన్ ఎ వంటి మూలకాలు బొప్పాయిలో ఉంటాయి, ఇవి ప్లేట్‌లెట్లను పెంచడంలో సహాయపడతాయి. కార్పాన్ ప్లేట్‌లెట్ ఉత్పత్తిని ప్రోత్సహిస్తుంది. విటమిన్ సి మరియు ఫైబర్ కూడా ప్లేట్‌లెట్స్ ఏర్పడటానికి సహాయపడతాయి. ప్లేట్‌లెట్ ఉత్పత్తిలో విటమిన్ ఎ ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. రక్త కణాల నిర్మాణానికి ఫోలేట్ అవసరం. కాబట్టి బొప్పాయిలోని ఈ పోషకాల వల్ల ప్లేట్‌లెట్ల సంఖ్య పెరుగుతుంది, అయితే డెంగ్యూ చికిత్సకు వైద్యుడిని సంప్రదించడం చాలా ముఖ్యం.

**బొప్పాయి ఆకుల నుండి రసం ఎలా తయారు చేయాలి** : అన్నింటిలో మొదటిది, 5-10 తాజా మరియు మృదువైన బొప్పాయి ఆకులను తీసుకోండి. రన్నింగ్ ట్యాప్ కింద నడుస్తున్న నీటిలో వాటిని 5-6 సార్లు కడగాలి. ఇప్పుడు ఆకులను జ్యూసర్ జార్ లో వేసి రసం వచ్చేవరకు రుబ్బుకోవాలి. ఇప్పుడు, మిశ్రమాన్ని చక్కటి గుడ్డ సహాయంతో వడకట్టండి. ఈ రసాన్ని గ్లాసులో నింపి తాగాలి.

# ద్వేష పూరిత ప్రసంగాలు జాతి సమఖ్యతకు విఘాతం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఐక్యరాజ్య సమితి ప్రతి ఏడాది జూన్ 18 న అంత ర్ జాతీయ ద్వేష పూరిత ప్రసంగాల వ్యతిరేక దినము గా పాటిస్తూ సభ్య దేశాలు సమా వేసాలు నిర్వహించి ప్రజలను జాగృతం చేయ డం జరుగుతుంది ఈ సందర్భాన్ని పురస్క రించు కొని ఫౌండేషన్ ఫర్ పీస్ అండ్ హార్మోనీ మరియు ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఫర్ రిలీజియస్ ఫ్రీడమ్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం డాక్టర్ ఎల్ బి కాలేజీ ప్రాంగణం లో ఉన్న గాంధీ సెంటర్ హాలు లో ప్రత్యేక. సమావేశం సంస్థ చైర్మన్ నరవ ప్రకాశ రావు అధ్యక్షతన జరిగింది. తోలు త సర్వమ త ప్రార్థన నిర్వహించారు నరవ ప్రకాశ రావు సంస్థ ఆశయాలు వివరించారు .ఆయన మాటలాడుతూ ప్రతివారు శాంతి ని కోరుకుంటారు కాని కొంతమంది మ త పెద్దలు రాజకీయ నాయకులు తమ స్వార్థం కోసం ప్రజలలో అల్లరులు సృష్టించ డా నికి ప్రయత్నము గా ప్రసంగాలు చేస్తారని ప్ఠీరి పట్ల అప్రమత్తంగా ఉండాలని ముక్యంగా యువతను జాగృతం చేయడం మనందరి బాధ్యత అని అన్నారు.

సమావేశం లో పాల్గొన్న ముఖ్య వక్తలు ఎ యు మాజీ రిజిస్ట్రార్ వెలగపూడి ఉమమేహేశ్వర రావు..ఎ యు మాజీ ఆచార్యులు కే.రవి..జి. పద్దయ్య డాక్టర్ డివి సూర్యరావు.. బ్రహ్మకుమారి రమా మాట్లాడుతూ ఇటీవల ద్వేష ప్రసంగాలు పెరుగు తున్నాయని.ఆవిధంగా శాంతి కి భంగం కలిగి జాతి సమాఖ్యత కు భంగం కలుగు తున్న దని ఈ స్థితిని విద్యాధి కులు ఖండించాలని ముఖ్యంగా మత పెద్దలు... రాజకీయ నాయకులు బాధ్యతగా ప్రసంగాలు చెయాలని కోరారు ద్వేశం సహించ రానిదని మనం బ్రతుకుతూ ఇతరులను బ్రతక నివ్వడం సరైన విధానమని ఇదే అంశాన్ని గాంధీ తన చేస్టల ద్వారా తన బోధన ల ద్వారా నిరూపించారని అదే మన మార్గమని అనుసరనీయమని అన్నారు.యువత ను జాగృతం చేయ డం మన అందరి బాధ్యత .అని అన్నా రు.అందరు కలసి శాంతి ప్రతిజ్ఞ చేశారు గాంధీ బొమ్మకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. .సమావేశం లో అబ్దుల్ మున్నారు...హుస్సన్...చాట్ల బాబురావు రెడ్డి ...డాక్టర్ కే సత్య మూర్తి ,డాక్టర్గౌరీ, శంకం,.డాక్టర్ సుబ్బా రావు తదితరులు పాల్గొన్నారు.

# చిర స్మరణీయం డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ సేవలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జనసంఘ్ వ్యవస్థాపకులు జాతీయ భావ సిద్ధాంత రూపకర్త దేశభక్తికి నిలువుటద్దంగా నిలిచిన స్ఫూరి ప్రదాత,కశ్మీర్ భారతదేశం లో భాగమని ఎలుగెత్తి చాటిన నిజమైన దేశ భక్తుడు.దేశం కోసంప్రాణత్యాగం చేసిన మహనీయుడు జాతీయవాది, గొప్ప విద్యావేత్త డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ ను పురస్కరించుకుని మహోన్నత వ్యక్తికి ఘనమైన నివాళులు ఈ సందర్భంగా దేశానికి ఆయన చేసిన సేవలను స్మరించుకుందాం. అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సీ.ఎం రమేష్ అన్నారు.

**అనకాపల్లి ఎం.పీ కార్యాలయం లో దివంగత డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీకి ఘన నివాళి.**

అనకాపల్లి ఎం.పీ కార్యాలయంలో సీ.ఎం రమేష్ ఆదేశాలు మేరకు జిల్లా అధ్యక్షులు పరమేశ్వరరావు ఆధ్వర్యం లో నిర్వహించిన శ్యామ్ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి కార్యక్రమానికి బీజేపీ నాయ కులు హజరయ్యారు. ఈ సందర్భంగా శ్యామ్ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జిల్లా అధ్యక్షులు మాట్లా డుతూ అఖండ భారతదేశ స్ఫూర్తిని గుండెగుండెలోనూ రగిలిం చిన జాతీయవాది, నిరాండబరతకు నిదర్శ నంగా నిలిచిన జననేత, దేశభక్తికి నిలువుటద్దంగా నిలిచిన స్ఫూర్తిప్రదాత డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ అని కొనియాడారు. భారత దేశంలో సంపూర్ణంగా విలీనమైన జమ్మూ కాశ్మీర్ రాష్ట్రానికి ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించే ఆర్టికల్ 370కి వ్యతిరేకంగా శ్యామ ప్రసాద్ ముఖర్జీ ఉద్యమం ప్రారంభిం చారని కాశ్మీర్ కోసం ప్రాణాలనే త్యజించిన మహనీయుడు శ్యామ ప్రసాద్ ముఖర్జీ అని అన్నారు అదేవిధంగా అనకాపల్లి జిల్లా ప్రతి మండలం లో బీజేపీ నాయకులు ఘనముగా నివాళులు అర్పించారు అని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో నిఖిల్ గారు, విజయ్ నాయుడు గారు,జిల్లా ప్రధాన కార్యదర్శి కొండబాబు, అసెంబ్లీ కన్వీనర్ బొడ్డేడ నాగేశ్వరావు, జిల్లా యువమోర్చ అధ్యక్షులు గేదెల స్వరూప్, మండల అధ్యక్షులు నర్సింగ్ యాదవ్, కపిరి తాతారావు, మామిడిపాలెం సర్పంచ్ పూడి పరదేశి నాయుడు, గొల్లవిల్లి రామకోటేశ్వరావు మారిశెట్టి భాస్కరావు, దిలీప్ రాజు, తంగేటి శివ తదితరులు పాల్గొన్నారు.

# కృత్రిమ మేధస్సు పై ఉపాధి అవకాశాలు కోసం "ఏఐ సాఫ్ట్ " ప్రారంభం




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నగరానికి చెందిన ప్రముఖ సంస్థ డిజిటల్ వీడియోస్ వారి నిర్వహణ లో డాక్టర్ మణి భూషణ్ సారథ్యం లో యువ పారిశ్రామిక వేత్త ఆదిత్య భూషణ్ సమర్పణలో స్థానిక అంబికాస్ గ్రాండ్ హోటల్ నందు కోర్ టీం మీట్ అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథి గ విచ్చేసిన ప్రముఖ వాస్తు బ్రహ్మ జ్యోతిష్య రత్న భూషణ్ డాక్టర్ నారాయణ మూర్తి పట్నాయక్ మరియు ప్రజాపిత బ్రహ్మ కుమారి రామేశ్వరి అక్కయ్య గార్ల చేతులమీదుగా ప్రముఖుల సమక్షం లో సాఫ్ట్వేర్ కంపెనీ లోగో ను ఆవిష్క రించారు. కృత్రిమ మేధస్సు పై ఉపాధి అవకాశాలు కోసం "ఏఐ సాఫ్ట్ " బ్రాండ్ ను ప్రారంభించారు - ఫ్యూచర్ బ్రైన్స్ అనే నినాదం తో ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్సీ సేవలను ప్రతిఒక్కరికి ఈ " ఏఐ సాఫ్ట్ " ద్వారా అందుబాటులోకి తెస్తున్నామని సంస్థ అధినేత ఫౌండర్ డాక్టర్ మణి భూషణ్ మాట్లా డుతూ తెలిపారు. ఈ సందర్భంగా సంస్థ ఎండి ఆదిత్య భూషణ్ మాట్లా డుతూ రాబోయే రోజుల్లో కృత్రిమ మేధస్సు అన్నిరంగాల్లో విస్తరిస్తున్నది , ఏఐ వినియోగం చాల వేగంగా అభి వృద్ధి చెందుతున్నదని , ఎన్నో ఉపాధి అవకాశాలు ఏఐ ద్వారా పొందవచ్చు అని , మన సాఫ్ట్వేర్ కంపెనీ " ఏఐ సాఫ్ట్ " ద్వారా ,వెబ్ సైట్స్ , డిజిటల్ మార్కెటింగ్, అప్స్ , సాఫ్ట్వేర్స్ తయారు చేస్తూ యువతకు ఉపాధి కల్పిస్తు న్నామని , ఎవ్వరైనా ఉపాధి కావాలి అనుకుంటే 9848418582 ద్వారా పూర్తి సమాచారం పొందవచ్చు అని , విశాఖపట్నం నుండి యావత్ భారత దేశం అంత ఈ సేవలు అందు బాటులోకి తెస్తున్నామని , చిన్న , సూక్ష్మ , మధ్య తరగతి బిజినెస్ మరి యు సేవలకు ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్సీ వినియోగం, అతి తక్కువ ఖరీదులో అందుబాటులోకి తెచ్చి, వాటి ద్వారా వారి వ్యాపార అభివృద్ధి దోహద పడాలని, ఈ " ఏఐ సాఫ్ట్ " సంస్థ ఈరోజు ప్రారంభించామని తెలిపారు. నిరుద్యోగ యువతకు " ఏఐ సాఫ్ట్ "ఒకడెస్టినేషన్ అని , అందరు భాగ స్వామ్యం అవ్వాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం లో సీఈఓ సీత రామ స్వామి, ఎడిటర్ నీరజ భూషణ్, "ఏఐ సాఫ్ట్" కోర్ టీం మెంబెర్స్ , ఇతరులు అధిక సంఖ్యలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

# సీఐ విద్యాసాగర్ను కలిసి అభినందనలు తెలిపిన తిలక్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** పోలీస్ విభాగంలో వివిధ హోదాల్లో బాధ్యతలు నిర్వహించి మల్కాపురం సిఐ గా బాధ్యతలు చేపట్టిన ఎస్.విద్యాసాగర్ ను సీనియర్ జర్నలిస్టు,ది నేషనల్ కన్స్యూమర్ రైట్స్ సౌత్ ఇండియా కోఆర్డినేటర్ ఎంవిఎస్జి తిలక్ కలిసి పుష్పగుచ్చాలు అందజేసి అభినందనలు తెలిపారు. సిఐ విద్యాసాగర్ గతంలో న్యూ పోర్ట్, త్రీ టౌన్, గజపతినగరం, అనకాపల్లి టౌన్, హర్బర్ ట్రాఫిక్లో సిఐ హోదాలో విధులు నిర్వహించి ఇటీవల వీఆర్ నుండి మల్కాపురం సిఐగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా తిలక్ మాట్లాడుతూ సీఐ విద్యాసాగర్ ఎక్కడ విధులు నిర్వహించిన అంకితభావంతో పనిచేసి అందరి అభిమానాన్ని పొందుతారని కొనియాడారు. పారిశ్రామిక ప్రాంతమైన మార్కాపురంలో శాంతి భద్రతల పరిరక్షణలో ఆయన అనుభవం ఎంతో ఉపయోగపడుతుందని తిలక్ అన్నారు.

# తిరుమలలో సంప్రదాయాలు పాటిస్తాం...: హోంమంత్రి అనిత



ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత పదవిని చేపట్టాక తిరుమలకు తొలిసారిగా విచ్చేశారు. ఈ ఉదయం వీఐపీ బ్రేక్ సమయంలో తన కుటుంబ సభ్యులతో అనిత శ్రీవారి దర్శనం చేసుకున్నారు. దర్శనం తర్వాత రంగనాయకుల మంటపంలో హోం మంత్రి కుటుంబానికి ఆలయ అర్చ కులు వేదాశీర్వచనం అందిం చారు. టీటీడీ అధికారులు తీర్థప్రసా దాలు అందజేశారు.

అంతకుముందు, అలిపిరి సప్త గోప్రదక్షిణ మందిరం వద్ద మంత్రి అనితను మీడియా పలకరించింది. అయితే, తాము తిరుమల సంప్రదా యాలు పాటిస్తామని, రాజకీయాలు మాట్లాడబోమని అనిత స్పష్టం చేశారు. తాము దైవదర్శనం కోసం వచ్చామని, ఇప్పుడు గోపూజ చేయడానికి వెళు తున్నామని వెల్లడించారు.

ఇక, పలువురు టీడీపీ ఎమ్మెల్యేలు కూడా వీఐపీ బ్రేక్ సమయంలో స్వామివారి దర్శనం చేసుకున్నారు.

# జులై 10న కోర్కెల దినం విజయవంతం చేయండి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మూడవసారి అధికారంలోకి వచ్చిన కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు అమలు చేయడానికి పూనుకుంటుందని, ఈ విధానాలకు అడ్డుకట్ట వేసేందుకు జులై 10న (బుధవారం) "దేశవ్యాప్తంగా కోర్కెల దినం" విజయవంతం చేయాలని సిఐటియు విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.కె.ఎస్ వి కుమార్ పిలుపునిచ్చారు.

విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ టౌన్షిప్ లో జరిగిన జిల్లా విస్తృత సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కుమార్ పాల్గొని మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం లేబర్ కోడ్స్ అమలు చేసే ఉత్తర్వులను ఇవ్వడానికి సిద్ధపడుతుందన్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వాలు ఏర్పడిన తర్వాత కార్మిక ప్రజా వ్యతిరేక చట్టాలను అమలు చేయడానికి తగిన కార్యాచరణ రూపొందిస్తున్నది.

29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ ను యజమానులకు ఉండటంవల్ల కార్మిక వర్గం తీవ్ర శ్రమదోపిడికి గురవుతుందన్నారు. తక్షణమే లేబర్ కోర్సు రద్దు చేయాలని, ప్రైవేటీకరణను, జాతీయ నగదు బదిలీకరణ పథకం (నేషనల్ మోనిటైజేషన్ ఆఫ్ పైప్లైన్) లను ఆపాలనీ, కనీస వేతనాలు నెలకు రూ. 26 వేలు చొప్పున నిర్ణయించి అమలు చేయాలని, కాంట్రాక్ట్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, కాంట్రాక్టరును తొలగించినా కార్మికులను తొలగించరాదని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, ఓల్డ్ ఫెన్షన్ స్కీమ్ ను అమలు చేయాలని, నూతన పెన్షన్ స్కీమ్ ను రద్దు చేయాలని, స్కీమ్ కార్మికులు అంగన్వాడీ, ఆశా, మధ్యాహ్నభోజన కార్మికులను ప్రభుత్వం కార్మికులుగా గుర్తించాలని, వారికి కనీస వేతనాలు చెల్లించాలని, వారికి కనీస వేతనం మరియు పెన్షన్ లాంటి సామాజిక భద్రతా సౌకర్యాలు కల్పించాలని, విశాఖ స్టీల్ ప్లాంట్ ను పూర్తి సామర్థ్యంతో నడపాలని, విశాఖ స్టీల్ ప్లాంట్ రక్షణకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని, బిల్డింగు, ఆటో, ముఠా, తోపుడు బళ్ళు, కార్మికుల సమగ్ర చట్టం చేయాలని తదితర డిమాండ్లతో జులై 10న దేశవ్యాప్తంగా కోర్కెల దినం జరపాలని పిలుపునిచ్చారు . ఈ పిలుపులో మొత్తం కార్మిక వర్గం పాల్గొని విజయవంతం చేయాలని, తద్వారా మోడీ ప్రభుత్వానికి హెచ్చరిక తెలియజేయాలన్నారు.

ఎస్ జ్యోతిశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిఐటియు జిల్లా కార్యదర్శి పి మణి, బి జగన్, ఉపాధ్యక్షులు పి వెంకట్ రెడ్డి, శ్రీనివాస్, రామస్వామి, ఎం సుబ్బారావు, అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

# వీసీబి 12 శాతం డెవిడెంట్ చెల్లింపు




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంకు సభ్యులకు 12 శాతం డెవిడెంట్ బ్యాంకు చైర్మన్ చలసాని రాఘవేంద్రరావు ప్రకటించారు. మద్దిలపాలెం సమీపంలో కాకతీయ కల్చరల్ అసోసియేషన్ హాల్లో జరిగిన బ్యాంకు 109 వ వార్షిక మహాజన సభ లో ఆయన ఈ ప్రకటన చేశారు.డివిడెంట్ 12 శాతం చొప్పున 38 కోట్ల 79 లక్షలు రూపాయలు చెల్లించ నున్నట్లు తెలిపారు. బ్యాంకు డైరెక్టర్ మానం ఆంజనేయులు ప్రసంగిస్తూ పేదలు, సామాన్య ప్రజల జీవన ప్రమాణాలు పెరిగే విధంగా రుణాలు మరింతగా అందజేసే విధంగా బ్యాంకు ఆలోచన చేయాల న్నారు.సమిష్టి కృషి తో బ్యాంకు అంచలంచెలు గా ఎదుగుతుంద న్నారు. పాలకవర్గం కృషి తో భవిష్యత్ లో మరింతగా బ్యాంకు అభివృద్ధి చెందగలదనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.బ్యాంకు అభివృద్ధికి సుదీర్ఘ సేవలు అందించిన మానం ఆంజనే యులు రాజీనామాను ఈ సభ లో ఆమోదించారు.బ్యాంకు డైరెక్టర్ జే.వి. సత్యనారాయణ మూర్తి ప్రవేశపెట్టిన సంప్రదింపుల కమిటీల ఎన్నిక పై తీర్మానాన్ని ఆమోదించారు. జేవీఎస్ఎన్ మాట్లాడుతూ బ్యాంకు బైలా నిబంధన లలోని 37(ఏ) లోని నియమాల ప్రకారం బ్రాంచిల సర్వసభ్య సమావేశా లలో సంప్రదింపుల కమిటీ ఎన్నిక జరుపుకుంటున్నామని తెలిపారు. సభ్యులకు, మేనేజర్ల కు మధ్య సంప్రదింపుల కమిటీలు పనిచేస్తా యన్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి సంప్రదింపుల కమిటీలు సమావేశమవుతాయన్నారు.ప్రతి మూడే ళ్లకు ఒకసారి ఏర్పాటయ్యే ఈ సంప్ర దింపుల కమిటీల్లో ప్రస్తుతం ఉన్న బ్యాంకు బ్రాంచిలలో 430 మంది సభ్యులు అవుతున్నారని తెలిపారు. బ్యాంకు డైరెక్టర్ సి. కృష్ణమోహన్ రావు అనుబంధ సంస్థ ఏర్పాటుపై ప్రవేశపెట్టిన తీర్మానాన్ని సమావేశంలో ఆమోదించారు.ఈ సందర్భంగా కృష్ణమోహన్ రావు మాట్లాడుతూ అనుబంధ సంస్థను ఏర్పాటు చేయడం ద్వారా మన సంక్షేమ పథకాలన్నింటినీ ఆ సంస్థ ద్వారా నిర్వహించే అవకాశం ఉంటుందన్నారు.ఈ విషయం పై బ్యాంకు చైర్మన్ చలసాని రాఘవేంద్ర రావు మాట్లాడుతూ రిజర్వ్ బ్యాంకు, కేంద్ర ప్రభుత్వం నుండి అనుమతి తీసుకొని ఎటువంటి ఆటంకాలు లేక పోతే అమలు చేయాలని అనుకుం టున్నట్లు తెలిపారు. ఈ సమావేశం లో విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంకుకు చెందిన 51బ్రాంచి ల మేనేజర్లు, ప్రతినిధులు మాట్లాడి బ్యాంకు అభివృద్ధి కోసం తమ అభిప్రాయాలను తెలియజేసారు.ఖాతాదారులకు మరిం తగా మెరుగైన సేవలు అందించేం దుకు వీలుగా ఋణ సదుపాయాలు, ఆధునిక సేవల గురించి చర్చించా రు.చార్టెర్డ్ అకౌంటెంట్, డైరెక్టర్ వి.చంద్రశేఖర్ మాట్లాడుతూ రుణాల సాంకేతిక రద్దు పై వివరణ ఇచ్చారు. 179 మొండి ఖాతాలను సాంకేతికంగా రద్దు చేసిన రుణ ఖాతాలుగా వర్గీకరిం చేందుకు పాలకవర్గం నిర్ణయించిం దన్నారు. తద్వారా మొండిబాకీలు ( ఎన్పిఏ ) సంఖ్య రీత్యా బాగా తగ్గుతుందన్నారు. ఆ ఖాతాలన్నింటికీ ఇప్పటికే వంద శాతం కేటాయింపులు చేసి ఉన్నట్లు పేర్కొన్నారు.పైగా వాటిలోని అత్యధిక ఖాతాలు న్యాయపరమైన చర్యలు తీసుకున్న వేనని తెలిపారు. ఇది పూర్తిగా సాంకేతికపరమైన చర్య మాత్రమేనని పేర్కొన్నారు.సమావేశం లో మరికొన్ని తీర్మానాలు ప్రవేశపెట్టి ఆమోదిం చారు.సమావేశంలో సీనియర్ వైస్ చైర్మన్ గుడివాడ భాస్కరరావు, డైరెక్టర్లు ఎస్. నాగభూషణ చౌదరి,ఏజే స్టాలిన్, ఎన్. కామరాజు, కే. భవాని, జి. జనార్ధనరావు, సిహెచ్. ఆదినారాయణ శాస్త్రి, ఎస్. జానకి రామచంద్రరాజు, వెంకట రమణ రావు, కే. ప్రసాదరావు, పార్వతీదేవి, కోటేశ్వరరావు, నారాయణ స్వామి, రామకృష్ణారావు, బాబూరావు సిఈఓ పి.వి. నరసింహమూర్తి పాల్గొన్నారు.

# ఘనంగా ఒలింపిక్ డే రన్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** అంతర్జాతీయ ఒలిం పిక్ డే సందర్భంగా ద ఒలింపిక్ అసోసియేషన్ విశాఖ బీచ్ రోడ్డులో నిర్వహించిన ఒలింపిక్ రన్ ఘనంగా జరిగింది. పశ్చిమ నియోజవర్గ ఎం.ఎల్.ఏ, భారత వాలీబాల్ సమాఖ్య ఉపాధ్య క్షుడు గణబాబు ముఖ్య అతిథిగా పాల్గొని జెండా ఊపి రన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో క్రీడలకు మంచి రోజులు రాబోతున్నాయన్నారు. రాష్ట్రంలో క్రీడా మౌలిక వసతులు కల్పించడంతో పాటు, ప్రతిభ ఉన్న క్రీడాకారులకు తగిన ప్రాధాన్యత, గౌరవం లభిస్తుందని అన్నారు. అనంతరం అంతర్జాతీయ క్రీడాకారులు, వివిధ కేంద్ర క్రీడా సంఘాల ప్రతినిధులు కలిసి నాలుగు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన సంద ర్భంగా గణబాబు గారిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం లో ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రసన్నకుమార్, ప్రధాన కార్యదర్శి కంచరాన సూర్యనారాయణ, డీఎస్డీఓ జూన్ గ్యాలియట్, సాయ్ administrative incharge, ద్రోణాచార్య అవార్డు గ్రహీత ఐ. వెంకటేశ్వర్లు, అర్జున్ అవార్డీ జయరాం, అర్జున అవార్డు గ్రహీత నీలంశెట్టి లక్ష్మి,ఒలింపిక్ అసోసియేషన్ ప్రతినిధులు, భారీ సంఖ్యలో క్రీడాకారులు, కోచ్ లు, స్కూల్ విద్యార్థులు, PETలు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ జగన్నాథ స్వామి రథయాత్ర మహోత్సవముల గోడపత్రిక ఆవిష్కరణ !



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దేవాదాయ ధర్మాదాయ శాఖ శ్రీ జగన్నాథ స్వామి దేవస్థానం, టౌన్ కొత్త రోడ్, విశాఖపట్నం నందు తేది 06-07-2024 నుండి 18-07-2024 వరకు శ్రీ జగన్నాథ స్వామి రథయాత్ర మహోత్సవములు అత్యంత వైభవంగా జరుగును. ఈ సందర్భంగా విశాఖ దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు గౌరవ శ్రీ చెన్నుబోయిన వంశీకృష్ణ శ్రీనివాస్ రథయాత్ర గోడ పత్రికను దేవాలయ ప్రాంగణంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారికి ఎమ్మెల్యే రథయాత్రలో అన్నీ సదుపాయాలు కల్పించి భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగు జాగ్రత్తలు పాటించవలసిందిగా సూచనలు చేస్తూ, ఈ మహోత్సవములు అత్యంత వైభవంగా జరిగేందుకు తాము కూడా సహకరిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి రాజగోపాల్ రెడ్డి, ఆలయ అర్చకులు జగన్నాధాచార్యులు, యేడిద సురేష్ మరియు 36 వ వార్డు అధ్యక్షులు శ్రీనివాస్, కేదారి లక్ష్మీ, మజ్జి త్రినాథ్, గోడి నరసింహచారి, కొనాడ చిన్న తదితరులు పాల్గొన్నారు.

## ఎవాస్ 'ఘర్ ధడక్నే దో' కాంపెయిన్ ప్రారంభం




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** భారతదేశపు ప్రముఖ నిర్మాణ సామగ్రి కంపెనీ కంపెనీ ఇన్ఫ్రా మార్కెట్, తన డైరెక్ట్-టు-కన్సూమర్ (డి2సి) బ్రాండ్ 'ఘర్ ధడక్నే దో' కాంపెయిన్ ప్రారంభించిందని ఇన్ఫ్రా మార్కెట్ సహ వ్యవస్థాపకులు ఆదిత్య శర్మ తెలిపారు. ఇల్లు అనేది కేవలం భౌతికమైన స్థలం మాత్రమే కాదని, అది మన గుర్తింపుని ప్రతిఫలిస్తుందన్న ఆలోచనని నమ్ముతామన్నారు. మనుషులు ఇళ్ళతో పెంచుకునే సంబంధాన్ని మా కాంపెయిన్ వేడుక చేస్తుందన్నారు. కలల నివాసాన్ని నిర్మించుకోడానికి ఎవాస్ విశ్వాసనీయ భాగస్వామిగా నిలుస్తుందని తెలిపారు. గృహిణులు, గృహాల మధ్య వేళ్ళూనుకున్న బలమైన సంబంధాన్ని గుర్తిస్తుందన్నారు. మనలాగే మన ఇళ్ళు కూడా శ్వాసిస్తాయి, జీవిస్తాయి అన్న వాస్తవాన్ని ఈ కాంపెయిన్ వేడుక చేస్తుందన్నారు. మనకెంతో ఇష్టమైన కుటుంబ సభ్యుల పట్ల చూపించే సంరక్షణ, ఇంటిని కూడా చూసుకోవాలన్న ఆలోచన లక్ష్యంగానే ఇది సాగుతుందని తెలిపారు.

గుండెల నిండా ఆప్యాయతతో ఇళ్ళను తమ పిల్లల్లా, కుటుంబ సభ్యునిలా లేదా స్నేహితునిలా చూసుకుంటారన్నారు.

## సందడిగా ప్రారంభమైన ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ : పి.జి.ఆర్.ఎస్.





**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** నూతన ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ మార్గదర్శకాలకు కనుగుణంగా నిర్వహిస్తున్న తొలి ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమానికి ప్రజల నుంచి అనూహ్య స్పందననూతన ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అధికారులు నడుచుకోవాలని.. ప్రజా ఫిర్యాదులకు నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి సూచించారు.ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ తో పాటు.. జిల్లా జాయింట్ కలెక్టర్ జాహ్నవి, జిల్లా రెవెన్యూ అధికారి బి దయానిధి, ఇతర అధికారులు వినతులు స్వీకరించారు.

వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పాల్గొన్నారు.

# ప్రతీ సమస్యా పరిష్కారం కావాలి

**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** ప్రతీ సమస్యా పరిష్కారం కావాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి సమస్య పరిష్కారం దిశగా యోచిస్తుందన్నారు. సుపరిపాలన, సమర్థత, అవినీతి రహిత వ్యవస్థ లక్ష్యంగా పనిచేస్తుందని ఆయన చెప్పారు. జిల్లాలో ఉన్న అన్నీ మున్సిపాలిటీలోనూ మంచినీటి ట్యాంక్ లను శుభ్ర పరచాలని, శుభ్రపరచేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. త్రాగు నీరు సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. మంచి నీటి పైపులు ఎక్కడైనా లీకులు ఉన్నాయా లేదో తనిఖీ చేసి, లీకులు ఉంటే పైపులు మార్చాలని నాలుగు మున్సిపల్ కమీషనర్లను కలెక్టర్ ఆదేశించారు. డ్రైనేజీ ప్రదేశంలో మంచి నీటి పైపులు లీకులు ఉంటే మంచి నీరు కలుషితం అయ్యే అవకాశం ఉందని ఆ నీరు తాగి ప్రజల ఆరోగ్యం పాడైతే మున్సిపల్ కమీషనర్లు, ఇంజనీరింగ్, శానిటేషను, ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులపై తీవ్ర చర్యలు ఉంటాయని అధికారులను కలెక్టర్ హెచ్చరించారు. అంగన్వాడీ కేంద్రాల్లో ప్రతీ రోజూ చేతులు శుభ్రపరిచే కార్యక్రమం చేపట్టాలని, చేతులు ఎలా శుభ్రపరచుకోవాలో పిల్లలకు వివరించాలని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి అర్జీలు 124 అందాయి. జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సి.విష్ణు చరణ్, జాయింట్ కలెక్టర్ ఎస్.ఎస్.శోభిక ,ఇన్ ఛార్జ్ జిల్లా రెవెన్యూ అధికారి జి.కేశవ నాయుడులతో కలిసి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు.

ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమంలో అందిన అర్జీలు వివరాలు ఈ విధంగా ఉన్నాయి.పార్వతీపురం మున్సిపాలిటీ నుండి గుల్లిపల్లి శివన్నాయుడు వరహాల గెడ్డ గట్లు ఎడమవైపు ఉన్న స్థలం డాక్టర్ ద్వారపూడి రామ్మోహనరావు ఆక్రమించి, కంచె వేశారని వాటిని తిరిగి తమకు దక్కేలా చర్యలు తీసుకుంటూ, వరాహల గెడ్డ అక్రణలను అరికట్టేలా చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతూ దరఖాస్తు చేశారు.గుమ్మడివరం గ్రామం సీతానగరం మండలం నుండి జి. అప్పలరాజు తనకు అనారోగ్యం కారణంగా పెన్షన్ కోసం దరఖాస్తు చేసి 6నెలలు అయ్యిందని ఇప్పటి వరకు పెన్షన్ మంజూరు కాలేదని, పెన్షన్ మంజూరు చేయవలసిందిగా కోరారు.సాలూరు నియోజక వర్గం, పాచిపెంట మండలం నుండి షేక్ అబ్బుర్ బాజీ,ఉప్పల బుచ్చి వెంకటరాజు, కొవ్వాడ సురేష్ కుమారు F.S.T, SSTI) S.ST(II) టీమ్ లో వీడియోలు తీయించితిరని, రావాలసిన డబ్బులు ఇప్పించవలసిందిగా కోరుతూ దరఖాస్తు చేసుకున్నారు. పి.కోనవలస గ్రామ పంచాయతీ పరిధిలో గల చెరుకు పల్లి గ్రామం, పాచిపెంట మండలం నుండి మోర్చ రాములు గ్రామంలో సర్వే నెంబర్ 336/5లో గల నాయొక్క 0.50సెంట్ల సీలింగ్ భూమిని ఆక్రమించి సాగు చేస్తున్నారని గత చాలా కాలంగా రెవిన్యూ వారికి మోర పెట్టుకున్నా న్యాయం జరగలేదు. ఇప్పటికైనా నా భూమిని నాకు ఇప్పించవలసిందిగా కోరుతూ అర్జీ చేశారు.

శివన్నపేట గ్రామం, కురుపాం మండలం నుండి కొత్తకోట శ్రావణి తనకు వినికిడి సమస్య ఉన్నదని, డాక్టర్ నువ్వు సంప్రదించిన ఫలితం లేకపోయిందని, తనకు సదరన్ సర్టిఫికెట్ నువ్వు మంజూరు చేయవలసిందిగా దరఖాస్తులో కోరారు. దళ్ళవలస, గరుగుబిల్లి మండలం నుండి బలగ సింహాచలం 15 మండలాలలో వాలంటీర్లుగా 2019 నుండి 2024 ఏప్రిల్ వరకు చేసామని ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికలో బలవంతపు రాజీనామా చేయించడం వల్ల రాజీనామా చేయవలసి వచ్చిందని, మమ్మల్ని మరలా విదుల్లోకి తీసుకొని న్యాయం చేయవలసిందిగా కోరుతూ దరఖాస్తు చేశారు.తామర ఖండి గ్రామం సీతానగరం మండలం నుండి ఏగిరెడ్డి రామానాయుడు తన భూమిని భూఆక్రమణ చేసి, వేరొకరికి రిజిస్ట్రేషన్ జరిగినదని, దస్తావేజులను పరిశీలించి తనకు తగు న్యాయం చేయాలని



కోరారు.కల్లికోట నుండి సీరా సూరమ్మ సర్వే నెంబరు 187/11లో గల తన భూమి 0.17 సెంటు అక్రమణలు గురి అయినదని, న్యాయం చేయవలసిందిగా కోరారు. గుమ్మడం గ్రామం, సాలూరు మండలం నుండి పాగోటి సమంతా తన తండ్రి మరణించడం వల్ల యం జెపిఏడి సి రెసిడెన్షియల్ పరీక్షలు రాయలేకపోయానని అందువల్ల తనకు యం జెపిఏడిబిసిలో అడ్మిన్ ఇప్పించవలసిందిగా కోరుతూ దరఖాస్తు చేసుకున్నారు. సీతంపేట మండలం నుండి బిడ్డిక రామారావు గిరిజన ఎజెఎసి జాయింట్ సెక్రటరీ సీతంపేటలో 25 గిరిజనేతరులు గ్రామ కంఠ స్థలం అక్రమించుకున్నారని, 2016లోనే ఎల్టిఆర్ కేసులు నమోదు చేశారని, 2018 ఎస్డిసి ట్రైబల్ వెల్ఫేర్ ఎల్విన్ పేట అక్రమణలను తొలగించాలని ఆదేశించారు. గిరిజనేతరులు కోర్ట్ నుండి స్టే తెచ్చుకున్నారు. అధికారులను కలిసి గిరిజనేతరుల స్టే పై కోర్ట్ కి వెళ్లి అక్రమణలు తొలగించేలా కోర్ట్ లో చెప్పవలసిందిగా కోరగా, కోర్ట్ కు వెళ్లేందుకు తమ వద్ద నిధులు లేదని స్థానిక తాహిశీల్దార్ అన్నారు. జిల్లా కలెక్టర్ గారు దీనిపై తగు చర్యలు తీసుకోవాలని దరఖాస్తు సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యఆరోగ్య అధికారి డా: కె.విజయ పార్వతి, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి బలివాడ సత్యనారాయణ, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజనీరింగ్ అధికారి ఓ. ప్రభాకర రావు, జిల్లా బిసి సంక్షేమ సాధికారిత అధికారి ఎస్.కృష్ణ, జిల్లా నీటి యాజమాన్య సంస్థ పి. డి. కె రామచంద్ర రావు , గిరిజన సంక్షేమ ఇంజినీరింగ్ అధికారి జె శాంతీశ్వర రావు, ఆరోగ్య శ్రీ జిల్లా సమన్వయ అధికారి డా కొయ్యాన అప్పారావు ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# జిల్లాపై చెరగని ముద్ర



కొద్ది కాలంలోనే ప్రజల మనసులు గెలుచుకున్న కలెక్టర్ నాగలక్ష్మి

**విజయనగరం:** కేవలం 14 నెలల కాలంలోనే ప్రజలందరి మనసులు గెలుచుకొని, జిల్లా చరిత్రలో సుస్థిర స్థానం సంపాదించారు మన కలెక్టర్ నాగలక్ష్మి. ఈ కొద్ది రోజుల్లోనే ఆమె అజాత శతృవుగా, అందరికీ అభిమాన పాత్రులయ్యారు. జిల్లా అభివృద్ధి పట్ల తపన, నిరంతర శ్రమ, ఎటువంటి భేషజాలు లేని పనితీరుతో ఆమె అందరినీ ఆకట్టుకున్నారు. ఒకవైపు ప్రజాప్రతినిధులను సమన్వయం చేసుకుంటూ, అధికార యంత్రాంగాన్ని సమర్ధవంతంగా ముందుకు నడిపించారు. సాధించిన అనిర్వచనీయమైన విజయాలతో జిల్లా చరిత్రలో కలెక్టర్ నాగలక్ష్మి పేరు శాశ్వతంగా నిలిచిపోతుంది.

నిరాడంబరతకు మారుపేరు మన కలెక్టర్ నాగలక్ష్మి. ఉన్నత స్థాయి అధికారులనుంచి క్షేత్రస్థాయి సిబ్బందితో సైతం ఎటువంటి బేష జాలు లేకుండా మాట్లాడేవారు. 2023 ఏప్రెల్ 12న జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన నాగలక్ష్మి, అందరినీ కలుపు కొని ఎన్నో ప్రభుత్వ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించారు. అందరినీ కలుపు కొని పోయి, ప్రభుత్వ పథకాలను శతశాతం క్షేత్రస్థాయిలో అందించారు. విస్తృత పర్యటనలతో, జిల్లాపై సమగ్ర అవ గాహ న ఏర్పరుచుకున్నారు. ప్రభుత్వ ప్రాధాన్య తాంశాలను, పథకాలను సకాలంలో ప్రజలకు చేరువ చేశారు. జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచే క్షేత్ర స్థాయిలో ప్రభుత్వ కార్యక్రమాలు అమలుపై పర్యవేక్షణకు ఆసక్తి చూపే వారు. ప్రభుత్వ కార్యక్రమాల అమలులో లోపాలను గుర్తించి వాటిని సరిచేసేందుకు చర్యలు చేపట్టే వారు.

ఓటర్ల జాబితా సవరణలో తనదైన పనితీరుతో, రాష్ట్ర గవర్నర్ చేతులమీదుగా ఉత్తమ పురస్కారాన్ని పొందారు. జిల్లా ముఖ చిత్రాన్ని మార్చివేసే భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం శంకుస్థాపన ఆమె హయాంలో జరిగింది. జిల్లా వాసుల సుదీర్ఘ స్వప్నమైన ప్రభుత్వ వైద్యకళాశాల ప్రారంభోత్సవం కూడా కలెక్టర్ నాగలక్ష్మి పాలనా కాలంలోనే జరిగింది. ఫిషింగ్ జెట్టీ, కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం శంకుస్థాపన కూడా పూర్తయ్యింది. జెఎన్‌టియు గురజాడ విశ్వవిద్యాలయం అభివృద్ధి దిశగా పరుగులు వేసింది. గత అక్టోబరు నెలలో శ్రీ పైడితల్లి అమ్మవారి సిరిమాను పండుగ, విజయనగరం ఉత్సవాలను కూడా విజయవంతంగా నిర్వహించారు. ఇదే సమయంలో కంటకాపల్లి వద్ద ఘోర రైలు ప్రమాదం చోటుచేసుకోగా, తక్షణమే స్పందించి, తెల్లవారుఝాము వరకు సంఘటనా స్థలంలోనే ఉండి క్షతగాత్రుల ప్రాణాలను కాపాడి, ప్రశంసలను అందుకున్నారు. చిన్నపాటి పొరపాటు జరగకుండా, ఎన్నికల క్రతువును ఇటీవలే విజయవంతంగా నిర్వహించారు. ఎన్నికల సమయంలో ఆమె కనపర్చిన పట్టుదల, చొరవ, శ్రమ క్రింది స్థాయి అధికారులు, సిబ్బందికి మార్గదర్శకంగా నిలిచింది.

కలెక్టర్‌గా నాగలక్ష్మి కొత్త చరిత్ర సృష్టించారు. రాయలసీమ ప్రాంతంలోని అనంతపురం కలెక్టర్‌గా పని చేస్తూ, ఉత్తరాంధ్రలోని విజయ నగరం జిల్లాకు కలెక్టర్‌గా వచ్చిన ఆమె, ఇక్కడి ప్రజల ఆదరాభిమానాలను చూరగొని, కోస్తా ప్రాంతంలోని గుంటూరు జిల్లాకు కలెక్టర్‌గా వెళ్తున్నారు. ముచ్చటగా మూడుసార్లు కలెక్టర్‌గా విధులను నిర్వర్తించడమే కాకుండా, రాష్ట్రంలోని మూడు విభిన్న ప్రాంతాల్లో పనిచేసే అవకాశం రావడం ఐఏఎస్ చరిత్రలోనే అరుదైన ఘనతగా చెప్పుకోవచ్చు. ఇది ఆమె వ్యవహార దక్షత, కార్యశీలతకు గుర్తింపుగా పేర్కొనవచ్చు.

## డా. శ్యామ ప్రసాద్ ముఖర్జీ కి ఘన నివాళులు అర్పించిన బీజేపీ నేతలు



**పాడేరు, (విశాఖ సమాచారమ్),** జనసంఘ్ పార్టీ వ్యవస్థాపకులు, కేంద్ర మాజీ మంత్రి జాతీయ వాది డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన దివాస్ సందర్భంగా పాడేరులోని బీజేపీ జిల్లా కార్యాలయం వద్ద బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సల్ల రామకృష్ణ ఆధ్వర్యంలో బీజేపీ నేతలు ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు , అనంతరం బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కురుస ఉమా మహేశ్వర రావు మాట్లాడుతూ ఖండిత భారత్ అఖండత్వం కోసం పరితపించి, భావితరాల భవిష్యత్తు కోసం బలిదానం చేసిన మొట్టమొదటి దేశభక్తుడు, జనసంఘ్ వ్యవస్థాపకులు డా. శ్యామప్రసాద్ ముఖర్జీ అని జీవితంలో ప్రతి క్షణం, శరీరంలో ప్రతి కణం భారతమాత కే సమర్పించారన్నారు. ఇవాళ జమ్మూ కాశ్మీర్ భారత్ లో అంతర్భాగం కావడానికి ముఖ్యకారకులు డా. ముఖర్జీ గారే అని గుర్తు చేశారు,

ఆ మహనీయుడి వర్థంతి సందర్భంగా వారి స్మృతికి ఘన నివాళులు అర్పిస్తున్నామన్నారు.అనంతరం బీజేపీ జిల్లా అధ్యక్షులు పాంగి రాజా రావు మాట్లాడుతూ భారత పరిశ్రమలు, కార్మికశాఖ మొదటి మంత్రి.. చిత్తరంజన్ రైలింజన్ కర్మాగారం, భింద్రీ ఎరువుల కర్మాగారం, హిందూస్తాన్ ఏరో నాటికల్ వంటి సంస్థల్ని ప్రారంభించిన దార్శనికుడు. గొప్ప ప్రతిభాపాటవాలు ఉన్న ప్రజ్ఞాశాలి శ్యామా ప్రసాద్ ముఖర్జీ అని ఆయన కోరుకున్నట్లుగా జమ్మూకాశ్మీరులో ఆర్టికల్ 370ని ప్రధాని మోదీ రద్దుచేశారనీ అన్నారు. ఒకే దేశంలో రెండు రాజ్యాంగాలు, ఇద్దరు ప్రధానులు, రెండు జెండాలు ఉండ కూడదు అని ఆయన జీవితాంతం చివరి శ్వాస వరకు అలుపెరుగని పోరాటం చేసారని అన్నారు,అలాగే ఆయన ఆశయాల సాధనకు బీజేపీ ప్రభుత్వం నిత్యం కృషి చేస్తుందనీ అన్నారు, ఈ కార్యక్రమం జిల్లా ప్రధాన కార్యదర్శి రాఘవేంద్ర రావు, బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి పెనుమాక రవికుమార్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు శరబ వేమన, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పాంగి మత్స్య కొండ బాబు, బీజేపీ జిల్లా కార్యదర్శి వాడపల్లి అబ్బులు, బీజేపీ పాడేరు మండల అధ్యక్షులు పాంగి రవిచంద్ర, మైనారిటీ మోర్చా జిల్లా అధ్యక్షులు పాపిటి రాజు,బీజేపీ నాయకులు లకే అబ్బయ్ దొర, పాంగి ఈశ్వర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ లో ప్రమాణ స్వీకారం చేసిన అరకు ఎంపీ గుమ్మ తానూజా రాణి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** అరకు పార్లమెంటు సభ్యురా లుగా నూతనంగా ఎన్నికైన డాక్టర్ గుమ్మ తనూజారాణి 24న సోమవారం పార్లమెంట్ లో ప్రమాణ స్వీకారం చేశారు ఆంధ్రప్రదేశ్ సభ్యులు కు ముందు వరుస క్రమంలో అవకాశం లభించింది ఆమె హిందీ లో ప్రమాణ స్వీకారం చేశారు అరకు మాజీ ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ కోడలు, వైసిపి రాష్ట్ర యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెట్టి వినయ్ సతీమణి తనుజరాణి ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో అరకు ఎంపీగా గెలుపొందారు.ఈ మేరకు ఆమె దేశ రాజధాని ఢిల్లీ పార్లమెంట్లో ఎంపీగా ప్రమాణ స్వీకారం చేశారు, ఆమెకు వైసిపి శ్రేణులు అభినందనలు తెలిపారు. తనను గెలిపించిన అరకు నియోజకవర్గ ప్రజలకు అన్ని వేళలా అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

## జీవీఎంసీ 3వ జోన్ లో వేలంపాట నిర్వహణ

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ 3వ జోన్ పరిధిలో సీతమ్మధార వాణిజ్య సముదాయం (పాతది) దుకాణం నెంబర్ 7. ఎంవిపీ కాలనీ వాణిజ్య సముదాయం దుకాణాల నెంబర్ 7,10, 13,14,15,16 డైమండ్ పార్క్ కాలనీ వాణిజ్యసముదాయం (మొదటి అంతస్తు) దుకాణాల నెంబర్ 8, 9బీ జగ్గారావు బ్రిడ్జి వాణిజ్య సముదాయంలో దుకాణం నెంబర్ 4 ఆశీలు కొరకు బహిరంగ వేలం పాట నిర్వహించబడునని 3వ జోన్ జోనల్ కమిషనర్ విజయలక్ష్మి సోమవారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.

పైన తెలుపబడిన వాణిజ్య సముదాయాలలో గల దుకాణాలకు గాను తేదీ 03.07.2024 న ఉదయం 11 గంటలకు జీవీఎంసీ 3వ జోనల్ కార్యాలయం (ఆశీలమెట్ట) నందు బహింగ వేలం నిర్వహించ బడుతుందని, కావున ఆసక్తిగల వ్యక్తులు గాని సంస్థలు గాని వేలంపాటలో నిబంధనలకు లోబడి పాల్గొనవల సినదిగా తెలియజేయడమైనదని జోనల్ కమిషనర్ తెలిపారు.

మరిన్ని వివరాలకు సంబంధిత జోనల్ కార్యాలయము నందు పనివేళలో పర్యవేక్షకులను సంప్రదించగలరని ఆమె తెలిపారు.

## గిరిజన సమస్యలు పరిష్కరించాలి

### గుమ్మడి సంధ్యారాణి కి వినతిపత్రం



**అరకులోయ, (విశాఖ సమాచారమ్):** విజయవాడలో రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యరాణికి అరకు పార్లమెంట్ అధ్యక్షులు,మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి గిరిజన ప్రాంతంలో ఉన్న సమస్యలు గురుకుల పాఠశాల,కళాశాలలో ఔట్ సోర్సింగ్ పద్ధతిలో గత పది సంవత్సరాలుగా పని చేస్తున్నారని అలాగే ఐటీడీఏ పరిధిలో భాష వాలంటీర్స్ పని చేస్తున్నారని అందరికి రెగ్యులర్ చేసేలా చూడాలని గిరిజన ప్రాంతంలో గత వైసీపీ ప్రభుత్వం అభివృద్ధి కోసం కనీసం పట్టించుకోలేదుని సమస్యలు పరిష్కరించేలా కృషి చేయాలనీ గిరిజన సంక్షేమ శాఖ మంత్రిని మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ వినతి పత్రం సమర్పించారు సమస్యపై స్పందించాలని ఆయన కోరారు.

# సినిమా



## మెగాస్టార్ లిస్టులో మరో మాస్ కాంబో..



మెగాస్టార్ చిరంజీవి సెకండ్ ఇన్నింగ్ లో ఇప్పటి వరకు ఐదు సినిమాలు చేశారు. అందులో వాల్తేరు వీరయ్య మూవీ మాత్రమే బ్లాక్ బస్టర్ హిట్ అయ్యింది. భోళా శంకర్, ఆచార్య డిజాస్టర్ టాక్ తెచ్చుకున్నాయి. గాడ్ ఫాదర్, సైరా ఏవరేజ్ అయ్యాయి. ఖైదీ150 మూవీ కమర్షియల్ గా సక్సెస్ అయ్యింది. అయితే ఈ సారి చేస్తోన్న మూవీతో పాన్ ఇండియా లెవల్ లో హిట్ కొట్టాలనే కసితో మెగాస్టార్ ఉన్నారు. వశిష్ట మల్లిడి దర్శకత్వంలో విశ్వంభర మూవీ చేస్తున్నాడు. సోషియో ఫాంటసీ కథాంశంతో తెరకెక్కుతోన్న ఈ మూవీ షూటింగ్ దశలో ఉంది. 150 కోట్ల బడ్జెట్ తో యూవీ క్రియేషన్స్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. త్రిష ఈ మూవీలో హీరోయిన్ గా నటిస్తోంది. మరో నలుగురు హీరోయిన్స్ కీలక పాత్రలలో కనిపిస్తున్నారు. విశ్వంభర మూవీ తర్వాత మెగాస్టార్ చిరంజీవి చేయబోయే సినిమా గురించి అప్పుడే టాలీవుడ్ లో చర్చ మొదలైంది. మెగాస్టార్ చిరంజీవితో పెద్ద ప్రొడక్షన్స్ నిర్మాతలు అందరూ సినిమాలు చేయాలని అనుకుంటున్నారు. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ విశ్వప్రసాద్ వీరిలో ముందువరుసలో ఉన్నారు. ఇప్పటికే విశ్వప్రసాద్ చిరంజీవికి అడ్వాన్స్ కూడా ఇచ్చినట్లు ప్రచారం నడుస్తోంది. హరీష్ శంకర్ దర్శకత్వంలో మూవీ చేయాలని ప్లాన్ చేస్తున్నారంట. ప్రస్తుతం హరీష్ శంకర్ పీపుల్స్ మీడియాలోనే రవితేజతో మిస్టర్ బచ్చన్ మూవీ చేస్తున్నారు. ఈ మూవీ షూటింగ్ దశలో ఉంది. దీని తర్వాత పవన్ కళ్యాణ్ తో చేస్తోన్న ఉస్తాద్ భగత్ సింగ్ మూవీ కంప్లీట్ చేయాల్సి ఉంది. వచ్చే ఏడాది ఆ సినిమా పట్టాలు ఎక్కనుంది. ఉస్తాద్ కంప్లీట్ అయ్యాక మెగాస్టార్ చిరంజీవితో మూవీ ఏమైనా చేస్తాడా అనేది తెలియాల్సి ఉంది. కమర్షియల్ డైరెక్టర్ గా మంచి మాస్ ఇమేజ్ ఉండటంతో చిరంజీవి అతనితో సినిమా చేయడానికి మొగ్గు చూపించొచ్చు అనే ప్రచారం నడుస్తోంది. అయితే ఈ వార్తలలో వాస్తవం ఎంత అనేది ఇప్పట్లో తెలిసే ఛాన్స్ లేదు. మెగాస్టార్ చిరంజీవి విశ్వంభరతో బిజీగా ఉన్నారు. హరీష్ మిస్టర్ బచ్చన్ షూటింగ్ చేసుకుంటున్నారు. ఒక వేళ సినిమా ఉన్నా కూడా వచ్చే ఏడాదిలోనే ఎనౌన్స్ చేయొచ్చని ఇండస్ట్రీ వర్గాల మాట. ప్రస్తుతానికైతే దీనిపై ఎలాంటి స్పష్టత లేదని తెలుస్తోంది. ఇక మరోవైపు హరీష్ శంకర్ లిస్టు లో యువ హీరో రామ్ పోతినేని కూడా ఉన్నాడు. మరి ఆ కాంబినేషన్ ఎప్పుడు స్టార్ట్ అవుతుందో చూడాలి.

## ఎన్టీఆర్ 'వార్'... అనల్ అరసు సూపర్ అప్డేట్



ఆర్ఆర్ఆర్ సినిమా తర్వాత వచ్చిన క్రేజ్ తో ఎన్టీఆర్ పాన్ ఇండియా స్థాయిని మించి గుర్తింపు దక్కించుకున్నాడు. విదేశాల్లో కూడా ఎన్టీఆర్‌కి మంచి గుర్తింపు లభించింది. అందుకే ఆయన్ను హిందీ సినిమాల్లో నటింపజేస్తే మంచి ఫలితం వస్తుందనే ఉద్దేశ్యంతో పలువురు నిర్మాతలు ఆయనను సంప్రదించారు. యష్ రాజ్ ఫిల్మ్స్ బ్యానర్ లో రూపొందుతున్న గూఢచారి సినిమా వార్ 2 లో హృతిక్ రోషన్ తో కలిసి ఎన్టీఆర్ స్ర్కీన్ షేర్ చేసుకోబోతున్నాడు అనే విషయం తెల్సిందే. ఈ సినిమా కోసం ఎన్టీఆర్ ఫ్యాన్స్ తో పాటు ప్రతి ఒక్క తెలుగు సినీ ప్రేమికుడు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. వార్ 2 గురించి రకరకాలుగా పుకార్లు షికార్లు చేస్తున్నాయి. ఇలాంటి సమయంలో ప్రముఖ యాక్షన్ కొరియోగ్రఫర్ అనల్ అరసు ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. మొదటి నుంచి కూడా ఎన్టీఆర్, హృతిక్ ల మధ్య పోరాట సన్నివేశాలు ఉంటాయా? లేదా? అనే చర్చ జరుగుతుంది. తాజాగా అనల్ అరసు మాట్లాడుతూ... సినిమాలో క్లైమాక్స్ లో వచ్చే యాక్షన్ సన్నివేశంలో హృతిక్ రోషన్ మరియు ఎన్టీఆర్ లు ఉంటారు. ఆ ఫైట్ ను నేను కంపోజ్ చేస్తున్నాను. ప్రతి ఒక్కరిని సర్‌ప్రైజ్ చేసే విధంగా వార్ 2 యాక్షన్ సన్నివేశాలు ఉంటాయని హామీ ఇచ్చాడు. దేవర సినిమా షూటింగ్ ఇంకా పూర్తి అవ్వకుండానే వార్ 2 సినిమా షూటింగ్ లో ఎన్టీఆర్ పాల్గొన్నాడు. వచ్చే నెలలో వార్ 2 కొత్త షెడ్యూల్ కోసం మళ్లీ ముంబై వెళ్లే అవకాశాలు ఉన్నాయి అంటూ ఇండస్ట్రీ వర్గాల ద్వారా సమాచారం అందుతోంది. మరో వైపు కేజీఎఫ్ మేకర్ ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో కూడా ఎన్టీఆర్ నటించేందుకు రెడీ అవుతున్నాడు.

## సోనాక్షి హ్యాపీ మ్యారేజ్ మొదటి ఫోటో



ఏడేళ్ల ప్రేమాయణం తర్వాత సోనాక్షి సిన్హా తన ప్రియుడు జహీర్ ఇక్బాల్ ని చివరకు వివాహం చేసుకున్నారు. ప్రేమపక్షులు ఇరువైపులా కుటుంబ సభ్యులు, సన్నిహితుల సమక్షంలో ఒకటయ్యారు. వారి వివాహానికి సంబంధించిన మొదటి బంచ్ ఫోటోలు తక్షణమే ఇంటర్నెట్‌లో వైరల్‌గా మారాయి. ఈ అందమైన జంట తమ ప్రేమను గెలిపించుకుంది. అసలు వస్తారో రారో అన్న సందిగ్ధతల నడుమ సోనాక్షి సిన్హా తల్లిదండ్రులు ఈ పెళ్లికి హాజరయ్యారు. సోనాక్షి తండ్రి శత్రుఘ్న సిన్హా, మామ ప్రహ్లాద్ నిహలానీ తనను ఆశీర్వదిస్తున్న ఫోటోలు అంతర్జాలంలో వైరల్ అవుతున్నాయి. ఈ ఫోటోలను షేర్ చేయడమే గాక.. క్యాప్షన్‌లో ఈ జంట ఇలా రాసారు. "ఏడేళ్ల క్రితం (23.06.2017) ఒకరి కళ్లలో ఒకరు.. ఇదే రోజున మేం ప్రేమలోని స్వచ్ఛతను చూశాం. దానిని గట్టిగా పట్టుకోవాలని నిర్ణయించుకున్నాం. ఈ రోజు ఆ ప్రేమ అన్ని సవాళ్లను అధిగమించి విజయానికి మార్గనిర్దేశం చేసింది... ఈ అందమైన క్షణానికి దారితీసింది... మా ఇద్దరి కుటుంబాలు.. మా దేవుళ్లిద్దరి ఆశీర్వాదంతో... మేం ఇప్పుడు భార్యాభర్తలం. ఇప్పటి నుండి ఎప్పటికీ సోనాక్షి - జహీర్.. 23.06.2024." అని ఉద్వేగభరితమైన పోస్ట్ ని షేర్ చేసారు. సోనాక్షి ఆఫ్-వైట్ చీర మినిమల్ జ్యువెలరీలో అందంగా కనిపించింది. తలలో తెల్ల గులాబీలను జోడించింది. తెల్లటి కుర్తాలో జహీర్ అందంగా కనిపించాడు. సోనాక్షి - జహీర్‌లకు జూన్ 23ర వివాహం జరిగినట్లు వరుడి తండ్రి ఇక్బాల్ రతాన్సీ వెల్లడించారు. ఇటీవలి ఇంటర్వ్యూలో జహీర్ తండ్రి మీడియాతో మాట్లాడుతూ ఈ జంట వివాహం గురించి వెల్లడించారు. దీనికి హిందూ లేదా ముస్లిం ఆచారాలు ఉండవు. ఇది పౌర వివాహం అవుతుంది.. అని అన్నారు. సోనాక్షి పెళ్లి తర్వాత ఇస్లాం మతంలోకి మారుతుందన్న వార్తలను జహీర్ తండ్రి తోసిపుచ్చారు. కోడలు మతం మారడం లేదు.. అది ఖచ్చితంగా ఉంది. వారిది హృదయాల కలయిక .. మతానికి ఎటువంటి పాత్ర లేదు.. అని అతను చెప్పాడు. "నేను మానవత్వాన్ని నమ్ముతాను. భగవంతుడిని హిందువులు భగవాన్ అని, ముస్లింలు అల్లా అని పిలుస్తారు. కానీ చివరికి మనమంతా మనుషులం. జహీర్ - సోనాక్షికి నా ఆశీస్సులు ఉన్నాయి" అని ప్రకటించారు. ఈ పౌర వివాహం తర్వాత సోనాక్షి - జహీర్ ముంబైలోని బాస్టియన్‌లో వివాహ వేడుకలను నిర్వహించనున్నారు. పలువురు బాలీవుడ్ తారలు ఈ వేడుకలు విందుకు హాజరుకానున్నారు. ఇది భారీ విందు కార్యక్రమం అని సమాచారం. గతంలో హనీ సింగ్ -పూనమ్ ధిల్లాన్ కూడా తమకు ఆహ్వానం అందినట్లు ధృవీకరించారు. సోనాక్షి - జహీర్‌ల వివాహం కేవలం అంతరంగిక వ్యవహారం కాదు. ఎందుకంటే ఈ జంటను ఆశీర్వదించేందుకు బాలీవుడ్‌లోని కొందరు ది ప్రముఖులు హాజరవుతారు. ఈ వివాహానికి నటులు ఆయుష్ శర్మ, హుమా ఖురేషి , వరుణ్ శర్మ హాజరయ్యే అవకాశం ఉందని ఈ జంటకు సన్నిహిత వర్గాలు తెలిపాయి. దీంతో పాటు సల్మాన్ ఖాన్‌కు ఆహ్వానం కూడా పంపారు. సోనాక్షి తన హీరామాండి: ది డైమండ్ బజార్ సహనటులను ఫర్దీన్ ఖాన్, తాహా షా బదుషా, అదితి రావ్ హైదరీ, షర్మిన్ సెగల్ మెహతా సహా ఇతరులను కూడా ఆహ్వానించింది.

## మృణాల్ ఠాకూర్.. పెద్ద స్టెప్పే!!



బాలీవుడ్ బ్యూటీ మృణాల్ ఠాకూర్.. తెలుగులో సీతారామం మూవీతో ఎలాంటి క్రేజ్ దక్కించుకుందో అందరికీ తెలిసిందే. ఫస్ట్ సినిమాతోనే ఓవర్ నైట్ స్టార్ గా మారిపోయింది. హను రాఘవపూడి దర్శకత్వం వహించిన సీతారామంలో తన అందం, అభినయంతో అందరి మనసులు దోచేసింది. టాలీవుడ్ సీతగా పేరు సంపాదించుకుంది. ఆ తర్వాత వరుస అవకాశాలు వచ్చినా.. ఆచితూచి ఎంచుకుంది మృణాల్ ఠాకూర్. సీతారామం తర్వాత.. టాలీవుడ్ నేచురల్ స్టార్ నానితో కలిసి హాయ్ నాన్న సినిమా చేసింది. ఈ మూవీతో మరో హిట్ ను తన ఖాతాలో వేసుకుంది అమ్మడు. తెలుగు ప్రేక్షకులకు మరింత దగ్గరైంది. ఆ తర్వాత ఫ్యామిలీ స్టార్ మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది మృణాల్. కానీ ఆ సినిమా.. బాక్సాఫీస్ వద్ద అనుకున్నంత స్థాయిలో మెప్పించలేకపోయింది. దీంతో హ్యాట్రిక్ మిస్ చేసుకుంది. అయితే సినిమాలో యాక్టింగ్ తో మాత్రం మృణాల్ మెప్పించింది. ఫ్యామిలీ స్టార్ తర్వాత ఒక్క తెలుగు మూవీ కూడా అనౌన్స్ చేయలేదు మృణాల్. కానీ పలు సినిమాల్లో నటిస్తున్నట్లు తెలుస్తోంది. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ కల్కి 2898 ఏడీ మూవీలో కూడా మృణాల్ క్యామియో రోల్ పోషిస్తున్నట్లు కొద్దిరోజులుగా వార్తలు వస్తున్నాయి. దీనిపై మేకర్స్ ఇంకా అఫీషియల్ గా అనౌన్స్ చేయకపోయినా.. ఆమె సినిమాలో కనిపించనున్నట్లు తెలుస్తోంది. అయితే కల్కిలో మృణాల్ రోల్ కోసం ఇప్పుడు నెట్టింట చర్చ నడుస్తోంది. కల్కి సినిమాలో ఆమె తన కెరీర్ లోనే భిన్నమైన పాత్ర పోషించిందని టాక్ వినిపిస్తోంది. సినిమాలో మృణాల్ తల్లి పాత్రలో నటించినట్లు తెలుస్తోంది. భైరవ చిన్ననాటి రోల్‌కు మృణాల్ తల్లిగా కనిపించనుందని సమాచారం. దీంతో ఆమె డేరింగ్ స్టెప్ వేసిందని సినీ పండితులు చెబుతున్నారు. ఇప్పటి వరకు చేసిన సినిమాల్లో యువతిగా ఎలిగెంట్ రోల్స్ లో కనిపించిన మృణాల్.. ఇప్పుడు తల్లిగా నటించడం గ్రేటేనని అంటున్నారు. అయితే నటీనటులను స్కీన్‌పై పెర్ఫెక్ట్ గా చూపించడంలో నాగ్ అశ్విన్ టాలెంట్ అందరికీ తెలిసిందే. వైవిధ్యంగా అందరూ ఆకట్టుకునేలా పాత్రలను డిజైన్ చేస్తారు నాగీ. ఇప్పటికే రిలీజ్ చేసిన కల్కి ట్రైలర్ ద్వారా అది ఈజీగా తెలుస్తోంది. కమల్ హాసన్ అయితే యాస్కిన్ గా వేరే లెవెల్ లో కనిపించారు. మరి ఇప్పుడు మృణాల్ ఠాకూర్ రోల్ ను నాగ్ అశ్విన్ ఎలా డిజైన్ చేశారో? ఆమె ఎలా మెప్పిస్తుందో వేచి చూడాల్సిందే.

## సితార భవిష్యత్ సూపర్‌స్టార్



చుట్టూ ఎందరు ఉన్నా ఫ్రేమ్‌లో సితార కనిపిస్తే చాలు అది ప్రత్యేకంగా హైలైట్ అవుతుంది. టాలీవుడ్ ప్రిన్స్ మహేష్ బాబు వారసురాలు ప్రిన్సెస్ సితార వైబ్స్ గురించి అభిమానుల్లో ముచ్చట ఇది. ప్రతిసారీ నమ్రతా శిరోద్కర్ షేర్ చేసే అందమైన గ్రూప్ ఫోటోగ్రాఫ్స్ లో సితార హైలైట్. తనదైన అందం.. చిరు నవ్వు.. మనోహరమైన ముఖాభినయంతో సీతా పాప మంత్రముగ్ధులను చేస్తోంది. తన అందం.. నవ్వు మాత్రమే కాదు నటన, నాట్యం, మాస్ డ్యాన్సెస్ ఇలా అన్ని విధాలుగా ఆకట్టుకుంటోంది. కమర్షియల్ ప్రకటనల్లో నటించినా సితారే హైలైట్ గా కనిపిస్తోంది. బహుశా భారతదేశంలో ఏ ఇతర స్టార్ హీరో కుమార్తెకు కూడా ఇంతటి ఛరిష్మా లేదేమో! అనేంతగా క్యూట్ ఎక్స్ ప్రెషన్స్ తో సితార కట్టి పడేస్తోంది. ఇంతకుముందు సితార హాఫ్ శారీ ఫోటోగ్రాఫ్స్ అంతర్జాలంలో సునామీలా మారాయి. చాలా నగరాల్లో సితార ప్రముఖ కమర్షియల్ బ్రాండ్లకు ప్రమోటర్ గా హాఫ్ శారీలో కనిపించిన కటౌట్లు ఆకర్షిస్తున్నాయి. సూపర్ స్టార్ మహేష్ బాబు- నమ్రత శిరోద్కర్ జంట గర్వించే అందమైన కూతురు సితార భవిష్యత్ సూపర్ స్టార్ అవుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. సీతా పాపా అంటూ ఇంట్లో అందరూ అల్లారు ముద్దుగా గారాబంగా పిలుస్తుంటారు. కానీ ఇకపై ప్రిన్సెస్ సితార అని పిలవాల్సిన టైమ్ వచ్చిందని అభిమానులు భావిస్తున్నారు. టాలీవుడ్ కి ఒక రాకుమారి కావాలి.. అది సితార మాత్రమే! అంటూ ఫ్యాన్స్ తమ అభిమానాన్ని చాటుకుంటున్నారు. ఒక అగ్ర హీరో కుటుంబం నుంచి టాలీవుడ్ లో ఎవరూ సూపర్ స్టార్ లేరు. ఈ లోటు సితారతోనే భర్తీ అవుతుందని ఫ్యాన్స్ భావిస్తున్నారు. అయితే సితార నటిగా ఎప్పుడు తెరంగేట్రం చేస్తుంది? మహేష్-నమ్రత ప్రణాళికలు ఎలా ఉన్నాయి? అనే విషయాలు ఇప్పటికి ఇంకా రహస్యం. వాటి గురించి ఓపెనవుతారేమో చూడాలి.

# 117 జీఓ ను రద్దు చేసి 3, 4, 5 తరగతులను ప్రాథమిక పాఠశాలలో కొనసాగించాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** గత ప్రభుత్వ హయాంలో విలీనం చేయబడిన 3,4,5 తరగతులను యధావిధిగా కొనసాగించాలని ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ శ్రీ పి.రఘువర్మ నూతన ప్రభుత్వాన్ని కోరారు. మందస మండలం హరిపురం ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఎపిటిఎఫ్ సదస్సులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వం ఇంతకు ముందు ఇచ్చిన హామీ మేరకు 117 జీ.ఓని రద్దు చేయాలని కోరారు. అనంతరం జరిగిన విద్యా సదస్సు లో 'విద్యారంగం- కొత్త ప్రభుత్వం, కొత్త ఆశలు' అనే అంశం పై ఏపీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొప్పల భానుమూర్తి మాట్లాడుతూ నేడు ఉపా ధ్యాయులు పాఠశాలలో స్వేచ్ఛగా పని చేసే పరిస్థితి లేదని, ఉపాధ్యాయులు ని బోధనేతర పనుల నుండి తప్పించాలని, అదే విధంగా ఉపాధ్యాయులు పై యాప్ భారం తగ్గించాలని కోరారు. అదే విధంగా అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యా యులు సమస్యలు అన్నిటిని ప్రభుత్వం పరిష్క రించాలని కోరారు. పాఠశాలలో సమాంతరంగా తెలుగు మరియు ఆంగ్లమాధ్యమాలు నిర్వ హించే టట్లు కొత్త ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని ఆశావాహ దృక్పథంతో ఉన్నామని వివరించారు. సమావేశంలో ఇటీవల పదవీ విరమణ చేసిన ఏపీటీఎఫ్ సీనియర్ కార్యకర్త వి వి వరప్రసాదరావు నాకు అభినందన సత్కారం చేయడం జరిగింది. ఏపీటీయఫ్ సంఘ అభివృద్ధికి, విద్యార్థుల అభ్యున్నతికిఆయన చేసిన కృషిని వక్తలు కొనియాడారు. అనంతర పాఠశాల ప్రధానో పాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు, ఏ పిటీ యఫ్ మందస మరియు ఇతర మండలాలు, మందసలోని వివిధ పాఠశాలల ప్రధానో పాధ్యాయులు, సిబ్బంది వివి వరప్రసాద్ ను ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు జి.ఉమారాజ్, పీయంసి చైర్పర్సన్ వి.కళ, ఏపీటీయఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు యం. మదన్ మోహన్, యస్ వి. అనిల్ కుమార్, జిల్లా సబ్ కమిటీ సభ్యులు జి.భీమా రావు, డి రామ్మోహన్, చావలి శ్రీనివాస్, బి.ఢిల్లీశ్వర రావు,కె. గోపీ కృష్ణ, యస్ చాణక్య, జి.రాజేష్, పి. తిరుమల రావు మందస ఎపిటియఫ్ అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి యస్. కిరణ్ కుమార్, కె. సుందర రావు, ఏపీటీఎఫ్ సీనియర్ నాయకులు బి సుభాష్ బాబు, మందస మండల కార్యవర్గ సభ్యులు డి.చంద్రశేఖర్, యన్.కరుణాకర్,కె. జగ దీశ్వరరావు, బి.మురళీ మోహన్, సుశాంత్ కుమార్ రౌలో, డి. వైకుంఠ రావు,యన్. ఢిల్లీశ్వరరావు, బి.బైరాగి, కె. చిరంజీవి, డి.మోహనరావు, టి.ఉదయశ్రీ, పి. శ్యామల గౌరి, కె.పాపారావు, పి.తాతా రావు, యస్ గణేశ్వర రావు మరియు స్థానిక పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు యం. చక్రధర్, యల్. సాంబమూర్తి, కోదండ రావు మరియు మండలంలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అర్జీదారుల సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** నూతన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత, నూతన ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ "పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సెల్ సిస్టమ్" లో వచ్చిన అర్జీలు సత్వరమే పరిష్కారం చేసేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు. అర్జీల పరిష్కారంలో ఎటువంటి నిర్లక్ష్యం వహించరాదని, నిర్ణీత కాలవ్యవధిలో నాణ్యమైన పరిష్కారం చూపాలని సూచించారు. "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ" కార్యక్రమం సోమవారం ఉదయం కలెక్టర్ కార్యాలయ వీడియో సమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన ప్రజల నుంచి వివిధ సమస్యలపై అర్జీలను స్వీకరించారు

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నూతన ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్వహిస్తున్న తొలి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమానికి తమ సమస్యలను విన్నవించుకునేందుకు అర్జీదారులు హాజరైయ్యారని తెలిపారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమానికి విచ్చేసిన అర్జీదారుడు పూర్తి స్థాయిలో సంతృప్తి చెందేలా సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలని జిల్లా అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అర్జీదారుల సమస్యలను సావధానంగా వింటూ, వారి అర్జీలను సంబంధిత అధికారులకు ఎండార్స్ చేసి తక్షణమే పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా వివిధ శాఖలలో పెండింగ్ అర్జీలపై ఆరా తీసిన కలెక్టర్ ఎప్పటి కప్పుడు అర్జీలను పరిష్కరించేలా చొరవ తీసుకోవాలని సూచించారు.

ఈ సందర్భంగా సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమంలో 161 విజ్ఞప్తులు అందాయి.

జిల్లాలో ఎన్నికల నిర్వహణ సజావుగా జరిగేలా సహకరించిన జిల్లా అధికారులు అందరూ అదే స్ఫూర్తితో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను కూడా విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు

ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ జాహ్నవి, జిల్లా రెవెన్యూ అధికారి బి.దయానిధి, అన్ని శాఖలకు చెందిన జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి కొల్లు రవీంద్రకు శుభాకాంక్షలు తెలిపిన నీలబాబు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర బీసీ సెల్ అధ్యక్షులు కొల్లి రవీంద్రను తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర మంత్రిగా పదవి బాధ్యతలు స్వీకరించిన అనంతరం మంగళగిరి కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర బీసీ సెల్ కమిటీ సభ్యులు అభినందనలు తెలియజేయడానికి ఏర్పాటు చేసిన సమావేశానికి రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు మాదం శెట్టి నీలాబాబు పాల్గొని మంత్రివర్యులు, రాష్ట్ర బీసీ సెల్ అధ్యక్షులు కొల్లు రవీంద్ర కు పుష్ప పుష్ప గుచ్ఛం అందించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా నీలబాబు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి బీసీలకు ప్రాధాన్యత ఇస్తుందని అనేకమంది బీసీలు శాసనసభ్యులుగా పార్లమెంట్ సభ్యులుగా శాసన మండలి సభ్యులుగా అవకాశాలు కల్పించి సమాజంలో గుర్తింపు తీసుకు వచ్చిన నందమూరి తారక రామారావు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని సమాజంలో బీసీలు తలెత్తుకునే విధంగా ఆర్థికంగా బలపడే విధంగా ప్రభుత్వ పరంగా అనేకమైన సంక్షేమ పథకాలు ఇచ్చి ఆదుకోవాలని కోరారు. బీసీలను గుర్తించిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని నీల బాబు అన్నారు.

బీసీలకు అవకాశాలు కల్పిస్తున్న నారా చంద్రబాబు నాయుడు కు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేశారు.

# విశాఖ దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ దృష్టికి మత్స్యకార సమస్యలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ దక్షిణ నియోజకవర్గం నుంచి నూతనంగా ఎన్నికైన లిఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్‌ని ఆంధ్రప్రదేశ్ మెకనైజ్డ్ ఫిషింగ్ బోట్ ఆపరేటర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వాసుపల్లి జానకిరామ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ గారి నివాసంలో మత్స్యకర నాయకులు బాధితులతో పాటు మర్యాదపూర్వకంగా కలుసుకొని సమస్యలను ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకుని రావడం జరిగింది. ఈ సందర్భంగా జీవో నెంబర్ 369 ద్వారా 36 ఫిషింగ్ బాట్లకు ప్రభుత్వం విడుదల చేసినటువంటి కోటిమప్పై ఐదు లక్షల రూపాయల నిధులను 36 బోట్ల యజమానులకు అందజేయాలని, ప్రభుత్వానికి నివేదిక పంపించి నిధులు మంజూరు కాకుండా 2019 నుంచి వేట చేస్తూ ప్రమాదవశాత్తు సముద్రంలో మునిగిపోయినటువంటి 15 ఫిషింగ్ బోట్లకు కూడా నష్టపరిహారం అందజేయాలని ఎమ్మెల్యే గారికి తెలియచేయడం జరిగింది. 2017- 2020 సంవత్సరాల మధ్యన దాదాపుగా 300 ఫిషింగ్ బోట్లకు డీజిల్ సబ్సిడీ బకాయిలకు ఉన్నటువంటి 2,77,03,883/- (రెండు కోట్ల 77 లక్షల మూడు వేల ఎనిమిది వందల ఎనభై మూడు రూపాయలు) డీజిల్ సబ్సిడీ బకాయిలను విడుదల చేయాలని కోరడం జరిగింది.

అదేవిధంగా 17 6 2024 నాడు విశాఖ నుంచి వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు పూలు మనకు వద్ద అగ్నికి ఆహుతి పూర్తిగా కాలిపోయినటువంటి IND-AP-V5-MM- 17 నెంబర్ ఫిషింగ్ బోటుకు మత్స్య శాఖ అధికారులు 20,50,000/- (20 లక్షల 50 వేల రూపాయలు) నష్టపరిహారంగా అంచనా వేశారు. కావున పూర్తి నష్టపరిహారాన్ని బాధిత బోటు యజమానికి అందించడం కోసం గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, రాష్ట్ర మత్స్య శాఖ మంత్రివర్యులు కింజరపు అచ్చం నాయుడు దృష్టికి తీసుకుని వెళ్లి మత్స్యకారులకు రావాల్సిన నష్టపరిహారం పూర్తిగా అందజేసే విధంగా కృషి చేయాలని, మత్స్యకారుల జీవితాలు నిలబెట్టాలని ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ గారిని ఆంధ్రప్రదేశ్ మెకనైజ్డ్ ఫిషింగ్ బోట్ ఆపరేటర్స్ అసోసియేషన్ తరపున కోరడం జరిగింది. ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ స్పందిస్తూ బుధవారం మత్స్య శాఖ జాయింట్ డైరెక్టర్ తో ఈ సమస్యలపై సమావేశమై పూర్తిగా బాధితులందరికీ న్యాయం చేసే విధంగా కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది.

# జూలై 1 నుండి స్టాప్ డయేరియా కాంపెయిన్




**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** అతిసార నివారణ ప్రచార కార్యక్రమాన్ని (స్టాప్ డయేరియా కాంపెయిన్) పెద్ద ఎత్తున నిర్వహించాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆదేశించారు. అతిసార నివారణ ప్రచార కార్యక్రమాన్ని జూలై 1వ తేది నుండి ఆగష్టు 31వ తేదీ వరకు రెండు నెలల పాటు నిర్వహించాలని ప్రభుత్వం నుండి ఉత్తర్వులు జారీ అయ్యాయని ఆయన చెప్పారు. ఈ మేరకు జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశం సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యా, వైద్య ఆరోగ్య శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ, తాగునీరు పారిశుధ్య శాఖ, పట్టణ అభివృద్ధి, పంచాయతీ, గ్రామీణ అభివృద్ధి శాఖలు సమన్వయంతో పనిచేయాలన్నారు. ప్రతీ వారం చేపట్టాల్సిన పనులపై స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక ఉండాలని ఆయన స్పష్టం చేశారు. పారిశుధ్య డ్రైవ్ లు నిర్వహించి అతిసార ప్రభలుటకు అవకాశం ఉన్న స్థలాలను గుర్తించి అచ్చట ఉన్న చెత్తను శుభ్రం చేయాలని, మురుగు నీరు నిలువ లేకుండా చూడాలని, పూడికలు తొలగించడం, ముఖ్యంగా మార్కెట్ లు , ఆహార పదార్థాలు విక్రయించే స్థలాలు, మురికివాడలు, తాత్కాలిక నివాసాలు వద్ద దృష్టి సారించాలని సూచించారు. చెత్త సేకరణ, వాటి రవాణాపై ప్రత్యేక శ్రద్ధతో చర్యలు చేపట్టాలని, వర్షాకాలంలో మరిన్ని చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ప్రజా మరుగుదొడ్లను నిరంతరము శుభ్రపరచాలని, అతి ప్రమాదకర స్థాయిలో ఉన్న ప్రాంతాలపై దృష్టి సారించాలని ఆయన చెప్పారు. అన్ని తాగునీటి పథకాలపై దృష్టి సారించాలని, సమయానుసారంగా క్లోరినేషన్ చేయడం, తాగు నీటి పరీక్షలు నిర్వహించాలని ఆయన ఆదేశించారు. బావులు, బోరు బావులు, కొళాయి లను తక్షణం తనిఖీ చేయాలని ఆయన ఆదేశించారు. తాగు నీరు మురికి నీరు కలుషితం కావడం వలన అతిసార ప్రభలుటకు ఎక్కువ అవకాశాలు ఉంటాయని, వాటిని పర్యవేక్షణ చేయాలని ఆయన స్పష్టం చేశారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఇంజనీరింగ్ సహాయకులు నీటి వసతులు నుండి కుళాయి వరకు పూర్తి స్థాయిలో తనిఖీ చేయాలని ఆయన ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలలో తాగు నీరు, మరుగుదొడ్లను తనిఖీ చేసి ఎటువంటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. ప్రతీ అంగన్వాడీ కేంద్రంలో, పాఠశాలలలో చేతులు శుభ్రతపై చిన్నారులకు శిక్షణ ఇవ్వాలని ఆయన అన్నారు. తల్లిదండ్రులు సమావేశం నిర్వహించాలని అందులో చేతులు శు భ్రత, వ్యక్తిగత పారిశుధ్యంపై విధిగా చర్చించాలని ఆయన చెప్పారు. ఐదు సంవత్సరాల లోపు చిన్నారుల జాబితా సిద్ధంగా ఉండాలని ఆయన చెప్పారు. ఓ ఆర్ ఎస్, జింక్ టాబ్లెట్లు, ఐవి ఫ్లూయిడ్స్ సిద్ధంగా ఉంచాలని తద్వారా అనుకోనిపరిస్థితులలో ఉపయోగపడుత ుందని ఆయన అన్నారు. చిన్నారులకు టీకా కార్యక్రమం పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. సౌర విద్యుత్ తో పనిచేసే తాగు నీటి పథకాలు పనిచేయని పరిస్థితి ఉంటే తక్షణం మరమ్మతులు చేయించాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి సి. విష్ణు చరణ్, జాయింట్ కలెక్టర్ ఎస్ ఎస్ శోభిక, ఇన్ ఛార్జ్ జిల్లా రెవిన్యూ అధికారి జి కేశవ నాయుడు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి విజయ పార్వతి, ఆరోగ్య శ్రీ జిల్లా సమన్వయ అధికారి డా కొయ్యాన అప్పారావు, డి.ఆర్.డి.ఎ ప్రాజెక్టు డైరెక్టర్ వై సత్యం నాయుడు, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రామ చంద్ర రావు, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజనీరింగ్ అధికారి ఓ. ప్రభాకర రావు, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి బలివాడ సత్యనారాయణ, జిల్లా విద్యా శాఖ అధికారి జి పగడాలమ్మ, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి ఎం ఎన్ రాణి, జిల్లా మలేరియా అధికారి టి జగన్మోహన రావు తదితరులు పాల్గొన్నారు.

# వేగి వీధి విద్యుత్ సమస్యలు పరిష్కరించండి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి పట్టణం జీవీఎంసీ 81 వ డివిజన్ గవరపాలెం కరెంట్ ఆఫీస్ కార్యాలయం లో ఏఈ కె రాజేంద్రప్రసాద్ కి స్థానిక వేగి వీధిలో విద్యుత్ సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా 81వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మల్ల సురేంద్ర మాట్లాడుతూ వేగి వీధి జీవీఎంసీ గవరపాలెం హైస్కూల్ నందు ట్రాన్స్ ఫార్మర్ నెం. 365 యొక్క లోడ్ సరిపడనందున గత రెండు మాసముల నుండి తరచూ విద్యుత్ అంతరాయాలు కలగడం వలన ప్రజలందరూ ఇబ్బంది పడుతున్నారని, ఈ సమస్య ల వలన చదువుకునే విద్యార్థులకు, మహిళలకు మంచినీటి సమస్య, వ్యాపారస్తులందరికీ ఇబ్బంది కలుగుతుందని, తక్షణమే స్పందించి సదురు ట్రాన్స్ఫర్మర్ అప్గ్రేడ్ చేసి సమస్యని సాధ్యమైనంత తొందరలో పరిష్కరించాలని కోరారు. అనంతరం ఏఈ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ కచ్చితంగా సాయంత్రం కల్లా ట్రాన్స్ఫారం స్థలాన్ని సందర్శించి చేసి వారం రోజుల్లో సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వేగి లక్ష్మి ( మాజీ కౌన్సిలర్), వేగి సూరిబాబు, వేగి కృష్ణ, ఆడారి సూరి అప్పారావు, కర్రి మహాలక్ష్మి నాయుడు, అధిక స్థాయిలో వేగివీధి మహిళలు పాల్గొన్నారు.

# సిబిసి యోగ చిత్రప్రదర్శనకు విశేష స్పందన



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వశాఖకు చెందిన సెంట్రల్ బ్యూర్ ఆఫ్ కమ్యూనికేషన్ (సిబిసి) విశాఖ సాగరతీరంలో నిర్వహిస్తున్న చిత్ర ప్రదర్శన విశేష స్పందన లభిస్తోంది. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా స్థానిక యోగా విలేజ్ ఆవరణలో ఈ నెల 21 నుంచి 25 వరకూ ఐదు రోజుల పాటు యోగా చిత్రప్రదర్శన నిర్వహిస్తున్నారు. ఈ యోగా ప్రదర్శనలో ఎల్ సిడి ద్వారా, విర్చువల్ రియాలిటీ( వి ఆర్) లాంటి అత్యాధునిక సమాచార మాద్యమాలతో యోగాపై అవగాహన కల్పిస్తున్నారు. ఇందులో భాగంగా ప్రతీరోజా యోగా నిపుణులు సందర్శకులకు యోగా మెలకువలు నేర్పిస్తున్నారు. స్థానికులతో పాటు నగరంలోని వివిధ కళాశాలల, పాఠాశాలల విద్యార్థులు పెద్ద సంఖ్యలో చిత్రప్రదర్శనను తిలకించి యోగాపై అవగాహన పెందుతున్నారు. సోమవారం ఆంధ్రాయూనివర్సిటీ పాఠశాల విద్యార్థులకు ప్రత్యేకంగా యోగాసనాలు, యోగ క్రియలు, ప్రాణాయమంలపై యోగా నిపుణులు హేమా, మల్లిక్ లు శిక్షణ నిచ్చారు. ఎల్ సిడి తెరపై యోగాసానాలు, దేశభక్తి చిత్రాలు ప్రదర్శించడంతో విద్యార్థులు పెద్ద సంఖ్యలో చిత్ర ప్రదర్శనను తిల కిస్తున్నారు. సమాచార, ప్రసార శాఖకు చెందిన కళాకారులు వివిధ కళారూపాలతో ప్రభుత్వ పథకాలు, యోగాపై ప్రదర్శనలిస్తున్నారు. జబర్ దస్త్ ఫేం ప్రకాశ్, డేవిడ్ రాజ్, హేమా కళా బృందాల కళా ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షనగా నిలుస్తున్నాయి. ఈ యోగా చిత్రప్రదర్శనను తిలకించి నగర ప్రజలందరూ లబ్ధిపొందాలని సిబిసి సహాయ సంచాలకుడు షఫి మహమ్మద్ ఒక ప్రకటనలో కోరారు.

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839, 9160190123
Hyderabad (Sai Ganesh) : Cell : 9030841841, Kakinada (K.B. Ramarao): Cell: 9949413661, Parawada (satyanarayana): Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Bheemili (D.V.Chalapathi Rao) : Cell: 9849603258, Office (Raghunath) : 7013785256. Arilova (D.Venkatesh) : 73825 85777. Maddilapalem (G.Raamakrishna) : 99084 24231, Yelamanchili (P.S.N. Murthy) : 83095 38789 Anakapalli (M.Krishna Rao) : 63023 75539
Paderu (P.Ravi Kumar) : 94908 12271 Parvathipuram (S.S.Naidu) : 94900 27519 Chintapalli (Srinivas) : 94923 40861 Chodavaram (BVR Murthy) : 81431 22188

గమనిక : ఇక్కడ ఇవ్వబడిన పేర్లు కలిగిన వారిని మాత్రమే విశాఖ సమాచారమ్ దినపత్రికకు విలేఖరులుగా గుర్తించవలెను. ఇక్కడ పేరు లేకుండా ఎవరైనా విశాఖ సమాచారమ్ ప్రతినిధిగా చెబితే నమ్మవద్దు.